తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | సంపుటి: 2 | సంచిక: 214 | బుధవారం 25–12–2024 | పేజీలు: 08 | వెల: 5 | www.telanganamuchatlu.in



# కొత్త ఏడాదిలో ఇందిరమ్మ ఇండ్ల.. నిర్మాణం షురూ

- ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బిగ్ అప్ డేట్
- 33 జిల్లాలకు ప్రాజెక్ట్ డైరెక్టర్ల నియామకం
- ఇందిరమ్మ యాప్ ద్వారా ఇప్పటికే 32 లక్షల దరఖాస్తుల పరిశీలన

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బిగ్ అప్ డేట్ ఇచ్చారు. కొత్త ఏడాదిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం షురూ అవుతుందని తెలిపారు. ఈ క్రమంలో.. 33 జిల్లాలకు ప్రాజెక్ట్ డైరెక్టర్లను నియమించామని.. ఇందిరమ్మ యాప్ ద్వారా ఇప్పటికే 32 లక్షల దరఖాస్తులు పరిశీలించామని తెలిపారు. మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లు ఇస్తామని.. తొలి విడతలో దివ్యాంగులు, వితంతువులకు అవకాశం ఇస్తామన్నారు. మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సచివాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక సర్వేపై అధికారులతో చర్చించారు. అనంతరం.. కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 80 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని.. దరఖాస్తుల ఆధారంగా ఇంటింటికీ వెళ్లి సర్వే పూర్తి చేసినట్లు మంత్రి తెలిపారు. రేషన్ కార్డులతో సంబంధం లేకుండా సొంతంగా స్థలం ఉంటే ప్రాధాన్యం ఇస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లపై ప్రభుత్వం ఒక్క అడుగు వెనక్కి వేయదని అన్నారు. ఎలాంటి ప్రలోభాలు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఉండొద్దని చెప్పారు. రాబోయే రెండు రోజుల్లో ఒక వెబ్ సైట్‌ను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కాగా.. ఇందిరమ్మ కమిటీలు అర్హులను ఎంపిక చేస్తాయని మంత్రి పేర్కొన్నారు. ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్, వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

# క్రిస్టియన్ సోదరులకు,సోదరిమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన సిఎం

- క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రిస్టియన్ సోదరులకు, సోదరీమణులకు సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు
- ఏసుక్రీస్తు బోధనలు ఇప్పటికీ.. ఎప్పటికీ మానవాళికి మార్గదర్శకం
- శాంతి దూత ఇచ్చిన సందేశం మనందరికీ ఆదర్శంగా నిలుస్తుంది-

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**



క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రిస్టియన్ సోదరులకు, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు బోధనలు ఇప్పటికీ.. ఎప్పటికీ ప్రపంచంలోని మానవాళికి మార్గదర్శకమని అన్నారు. అన్ని మతాల సారాంశం మానవత్వమేనని ఆయన ఎంచుకున్న మార్గం అందరికీ దిక్సూచిగా నిలుస్తోందన్నారు. ఇతరుల పట్ల ప్రేమ, సహనం, శాంతి, సేవాభావం వంటి గొప్ప గుణాలను ఆచరించాలని.. శాంతి దూత ఇచ్చిన సందేశం మనందరికీ ఆదర్శంగా నిలుస్తుందని ముఖ్యమంత్రి అన్నారు.
ఏసు ప్రభువు బోధనలను అనుసరించి అన్ని మతాల సంక్షేమం, అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని తెలిపారు. క్రిస్టియన్ మైనారిటీల సర్వతోముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు. క్రిస్టియన్ సోదరులు సంతోషముతో, ఆనందోత్సహాలతో క్రిస్మస్ ను జరుపుకోవాలని, క్రీస్తు అనుసరించిన మార్గాన్ని అనుసరించి సమాజ అభివృద్ధికై అందరు పాటుపడాలని అన్నారు. రాష్ట్రమంతటా క్రిస్మస్ వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.



# ఎన్ఆర్ఎస్సీ కార్యాలయానికి హైడ్రా కమిషనర్..

- హైదరాబాద్ బాలనగర్‌లోని ఎన్ఆర్ఎస్సీ కార్యాలయాన్ని సందర్శించిన హైడ్రా కమిషనర్
- ఎన్ఆర్ఎస్సీ డైరెక్టర్ ప్రకాష్ చౌహాన్, డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ తో రంగనాథ్ సమావేశం
- ఎన్ఆర్ఎస్సీలో దశాబ్దాల నాటి శాటిలైట్ ఇమేజీలను పరిశీలించిన హైడ్రా కమిషనర్.

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

హైదరాబాద్ బాలనగర్‌లోని ఎన్ఆర్ఎస్సీ (నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్)కార్యాలయాన్ని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సందర్శించారు. ఎన్ఆర్ఎస్సీ డైరెక్టర్ ప్రకాష్ చౌహాన్, డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్‌తో హైడ్రా కమిషనర్ సమావేశమయ్యారు. అనంతరం.. ఎన్ఆర్ఎస్సీలో దశాబ్దాల నాటి శాటిలైట్ ఇమేజీలను హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. చెరువుల ఎఫ్‌టీఎల్ నిర్ధారణతో పాటు.. ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు ఎన్ఆర్ఎస్సీ శాటిలైట్ ఇమేజీలు ప్రధాన పాత్ర పోషిస్తాయని కమిషనర్ చెప్పారు. చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాలను గుర్తించడమే కాకుండా.. లోతట్టు ప్రాంతాలను, వరద ముప్పు ఉన్న ప్రాంతాలను గుర్తించేందుకు కూడా ఈ ఇమేజీలు ఎంతో ఉపయోగపడతాయని రంగనాథ్ తెలిపారు.వరదలు వచ్చినప్పుడు ఏ ప్రాంతాలు నీట మునిగాయి.. వరద కాలువల ఉధృతి, చెరువుల పూర్తి స్థాయి నీటి నిలువ సామర్థ్యం ఇలా అన్ని కోణాల్లో అంచనా వేశారు. భవిష్యత్తులో వరద ముప్పు లేకుండా జాగ్రత్తలు తీసుకోడానికి తీసుకోవాల్సిన చర్యలకు ఇమేజీలను రంగనాథ్ పరిశీలించారు. ఇప్పటికే సర్వే ఆఫ్ ఇండియా,

మిగతా 2లో



# కిమ్స్‌లో శ్రీతేజను పరామర్శించిన డీకే అరుణ

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

సంధ్య థియేటర్ ఘటనలో తీవ్రంగా గాయపడిన శ్రీతేజను బీజేపీ ఎంపీ డీకే. అరుణ పరామర్శించారు. కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యుల నుంచి తెలుసుకుని, బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, ఈ ఘటన దురదృష్టకరమని, ఒకరి మరణం, మరొకరి తీవ్ర గాయపడడం బాధకరమని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలను అందరూ ఖండించాల్సిన అవసరం ఉందని, సినీ పరిశ్రమ, రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబానికి మద్దతుగా నిలవాలని కోరారు.అయితే, ఈ ఘటనను కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయం చేయడం సరికాదని పేర్కొన్నారు. హీరో అల్లు అర్జున్ కుటుంబాన్ని సీఎం రేవంత్ రెడ్డి వేధించడం వెనుక వేరే మతలబు ఉండొచ్చని, అది త్వరలో బయటపడుతుందని అన్నారు. రేవంత్ రెడ్డి ఏం చేసినా దానికి కారణం ఉంటుందని,

మిగతా 2లో



# హైకోర్టులో కేసీఆర్, హరీశ్‌రావుకు బిగ్ రిలీఫ్..

- మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావులకు హైకోర్టులో ఊరట..
- కోర్టు జారీ చేసిన నోటీసులను సస్పెండ్ చేస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు..

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావులకు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టులో ఊరట లభించింది. ఈ మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు జారీ చేసిన నోటీసులను సస్పెండ్ చేస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు వెలువరించింది. విచారణ సందర్భంగా భూపాలపల్లి కోర్టు జారీ చేసిన ఉత్తర్వులు సరైనవి కావని హైకోర్టు న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. అదేవిధంగా ఫిర్యాదుదారుడు నాగవెల్లి లింగమూర్తికి నోటీసులు జారీ చేశారు.మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కూలిన ఘటనపై భూపాలపల్లి జిల్లా కోర్టులో క్రిమినల్ రివిజన్

మిగతా 2లో

# ముట్టుకున్నా ఊరుకోం.. బౌన్సర్లకు సీపీ ఆనంద్ వార్నింగ్!

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**



సినీ సెలబ్రిటీల బౌన్సర్లు, ప్రైవేట్ బాడీగార్డ్స్‌కు సీపీ ఆనంద్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. చట్టానికి వ్యతిరేకంగా ఎవరిపైనైనా దాడులు, బెదిరింపులకు పాల్పడితే క్రిమినల్ కేసులు పెట్టి జైలులో ఊచలు లెక్కబెట్టిస్తామని హెచ్చరించారు. బౌన్సర్లకైనా, ప్రైవేట్ బాడీగార్డ్స్‌కైనా పరిమితులు ఉంటాయని, అతిక్రమిస్తే కేసులు వెంటాడుతాయని చెప్పారు. బౌన్సర్లను, ప్రైవేట్ బాడీ గార్డ్స్‌ను, వీరిని నియమిస్తున్న ఏజెన్సీలకు కూడా హచ్చరికలు పంపించారు. సామాన్య ప్రజలపై దాడులు సహించబోమని, బౌన్సర్ల పేరుతో చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే వారిపై, నిర్వాహకులపై కూడా అత్యంత కఠినచర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ మేరకు పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ దగ్గర తొక్కిసలాట ఘటనపై మీడియాతో మాట్లాడిన సీపీ సీవీ ఆనంద్.. మినిట్ టూ మినిట్ వీడియో రిలీజ్ చేసి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చిన సంగతి తెలిసిందే. కాగా విధుల్లో ఉన్న పోలీస్ ఆఫీసర్లను తోసేసిన, వారిపై చెయ్యి వేసినా వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు. అలాగే పబ్లిక్‌ను పక్కకు తోసేసినా తాట తీస్తామని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. బౌన్సర్‌లను సప్లై చేసే ఏజెన్సీలకు కూడా వార్నింగ్ ఇస్తున్నాం. ఏదైనా ఇష్యూ జరిగితే బౌన్సర్‌ల బాధ్యత ఆ ఏజెన్సీస్‌తో పాటు బౌన్సర్లను నియమించుకున్న వీఐపీపైన కూడా ఉంటుంది. బౌన్సర్‌ల విషయంలో చాలా సీరియస్‌గా వెళ్తాం. మాకు లా అండ్ ఆర్డర్ ముఖ్యమంటూ సంచలన కామెంట్స్ చేశారు.

# పోలీసుల విచారణలో అల్లు అర్జున్ ఎమోషనల్..



- మూడు గంటల 35 నిమిషాలు విచారించిన పోలీసులు
- వీడియో చూసి అల్లు అర్జున్ ఎమోషనల్

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

హైదరాబాద్‌లోని సంధ్యాథియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేసి మరుసటి రోజు విడుదల చేశారు. అయితే ఈ కేసులో పలువురిని పోలీసులు విచారించిన విషయం తెలిసిందే. మరోసారి అల్లు అర్జున్‌ను మంగళవారం విచారించారు.ఈ విచారణలో అల్లు అర్జున్‌పై పోలీసులు ప్రశ్నలవర్షం కురిపించారు. పోలీసుల విచారణలో ఓ వీడియో చూసి అల్లు అర్జున్ ఎమోషనల్ అయ్యారని తెలుస్తోంది. మూడు గంటల 35 నిమిషాలు అల్లు అర్జున్‌ని పోలీసులు విచారించారు. సంధ్యా థియేటర్ ఘటనపై పోలీసులు తయారు చేసిన వీడియో చూసి కొంత భావోద్వేగానికి అల్లు అర్జున్ లోనయ్యారని సమాచారం. పోలీస్ ప్రశ్నలకు అల్లు అర్జున్ సమాధానం చెప్పారు. కొన్ని ప్రశ్నలకు తనకు తెలియదని.. థియేటర్ లోపల చీకటిగా ఉన్నందున అర్థం కాలేదని సమాధానమిచ్చారని తెలుస్తోంది. తన వల్ల కొన్ని మిస్టేక్స్ జరిగినట్లు అల్లు అర్జున్ ఒప్పుకున్నారని సమాచారం మళ్లీ విచారణకు పిలిస్తే ఎప్పుడైనా హాజరు అవుతానని అల్లు అర్జున్. చెప్పారు. పూర్తి

మిగతా 2లో

# దావోస్ పర్యటనలో ఈసారి ఆ రాష్ట్రాలే టార్గెట్..

- సీఎం రేవంత్ రెడ్డి వ్యూహం..

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమ్మిట్‌లో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, మరికొందరు మంత్రులు, ఆయా శాఖల అధికారులు జనవరి మూడో వారంలో దావోస్ వెళ్లనున్నారు. మొత్తం ఐదు రోజుల పాటు జరిగే ఈ సెషన్ జనవరి 20న మొదలై 24న ముగుస్తుంది. దీనికి సంబంధించి ఫోరమ్ నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందింది. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ఈ కార్యక్రమానికి తెలంగాణ తరపున ప్రతినిధి బృందం వెళ్ళనుంది.

**రైజింగ్ తెలంగాణ నినాదం**

గతేడాది జరిగిన సమ్మిట్‌కు వెళ్లిన సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్ బాబు దాదాపు రూ.41 వేల కోట్ల పెట్టుబడులు వచ్చేలా వివిధ కంపెనీలతో అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకున్నారు. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ, ఫ్యూచర్ స్టేట్ లాంటి థీమ్‌లను వివిధ దేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు పరిచయం చేశారు. రైజింగ్ తెలంగాణ, రైజింగ్ హైదరాబాద్ పేరుతో ఇటీవలే తొలి వార్షికోత్సవాన్ని (ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ఏర్పడి



ఏడాదైన సందర్భంగా) ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ఆయా శాఖలు సాధించిన ప్రగతిని ప్రజలకు ప్రభుత్వం వివరించింది. ఇదే క్రమంలో గతేడాదికంటే ఎక్కువ స్థాయిలో పెట్టుబడులను తీసుకురావాలని రేవంత్ సర్కార్ ప్రస్తుతం కృత నిశ్చయంతో ఉంది.

**ఈసారి గుజరాత్, మహారాష్ట్రతో పోటీగా..**

**గుజరాత్, మహారాష్ట్రలతో ఈసారి పోటీపడి తెలంగాణను ప్రపంచ చిత్ర పటంలో ప్రముఖంగా నిలబెట్టాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. వాతావరణ పరిస్థితులతో పాటు సుస్థిర ప్రభుత్వం, ఇండస్ట్రీ ఫ్రెండ్లీ పాలసీ తదితరాలను సీఎం, మంత్రి సమావేశాల్లో వివరించనున్నారు. వీరు దావోస్ వెళ్లడానికి ముందే ఐటీ, కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్యం తదితర విభాగాలకు చెందిన సిబ్బంది అక్కడకు వెళ్లి.. తెలంగాణ పెవిలియన్‌ను నెలకొల్పనున్నారు.**

**దీని ద్వారా రాష్ట్రంలో ఏయే రంగాల పరిశ్రమల స్థాపనకు ఎలాంటి అవకాశాలు ఉన్నాయో, వాటికి ఇప్పటి వరకు గ్లోబల్ పరిశ్రమలుగా గుర్తింపు పొందిన కంపెనీలు కొత్తగా స్థాపించిన యూనిట్లు, వాటి ద్వారా జరిగిన ఎగుమతులు, ఉపాధి కల్పన తదితరాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించనున్నారు.**



# పోలీసుల విచారణలో అల్లు అర్జున్ ఎమోషనల్..

**మొదటి పేజీ తరువాయి**

విచారణను పోలీసులు వీడియో రికార్డ్ చేశారు. విచారణ సమయంలో కేవలం మూడు సార్లు మాత్రమే అల్లు అర్జున్ వాటర్ తాగారు. తన వాహనంలో ఉన్న బిస్కెట్స్, డ్రై ఫ్రూట్స్, తిని అల్లు అర్జున్ టీ తాగారని సమాచారం.

కాగా.. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో సినీ నటుడు అల్లు అర్జున్ విచారణ ముగిసింది. మంగళవారం ఉదయం 11 గంటలకు తన తండ్రి అల్లు అరవింద్‌తో కలిసి అల్లు అర్జున్ చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. అల్లు అర్జున్ లాయర్, మామ చంద్రశేఖర్ రెడ్డి, బన్నీ వాసు కూడా చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఆ విచారణలో అల్లు అర్జున్‌ను మధ్యాహ్నం 2.47 గంటల వరకు విచారించారు. ఈ విచారణలో ఏసీపీ రమేష్ కుమార్ కీలకంగా వ్యవహరించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన జరిగినపుడు రమేష్ కుమార్ కుమార్ అక్కడే ఉన్నారు.

చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో అల్లు అర్జున్ విచారణ ముగిసింది. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటపై మూడు గంటలు పాటు విచారణ చేసిన పోలీసులు.. అల్లు అర్జున్‌ను 20 ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. మూడున్నర గంటల పాటు అల్లు అర్జున్ స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు పోలీసులు. అవసరమైతే మరోసారి నోటీసులు ఇస్తామని పోలీసులు తెలిపారు. మరోసారి విచారణకు రావాల్సి ఉంటుందని.. అందుబాటులో ఉండాలని అల్లు అర్జున్‌కు పోలీసులు తెలిపారు. పోలీసులు సేకరించిన వీడియోలు, సీసీ ఫుటేజ్‌ను ముందు పెట్టి అల్లు అర్జున్‌ను విచారించారు.



# కిమ్స్‌లో శ్రీతేజను పరామర్శించిన డీకే అరుణ

**మొదటి పేజీ తరువాయి**

ఢిల్లీకి సూట్ కేసులు పంపించడంలో ఎక్కడో తప్పు జరిగిందని, అందుకే అల్లు అర్జున్‌ను లక్ష్యంగా చేసుకున్నట్లు ఉందని వ్యాఖ్యానించారు.సంఘటనపై అసెంబ్లీలో చర్చించిన తీరును ఆమె విమర్శించారు. అసలు సమస్యలపై దృష్టి పెట్టకుండా దారితప్పించిన రాజకీయాలు చేయడం సరికాదని అన్నారు. అల్లు అర్జున్ ఇంటిపై దాడి చేయడం గర్హితమని, దాడికి పాల్పడిన వారు రేవంత్ రెడ్డి నియోజకవర్గానికి చెందినవారేనని పేర్కొన్నారు. ఈ ఘటన వెనుక బలమైన కారణం ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. బాధితులకు ప్రభుత్వ మద్దతు అవసరమని, రాజకీయ లబ్ధి కోసం చిల్లర రాజకీయాలు చేయవద్దని హితవు పలికారు. పుష్ప సినిమాపై మంత్రి సీతక్క చేసిన వ్యాఖ్యలను డీకే. అరుణ ఖండించారు. గతంలోనూ పోలీసులను హీరోలుగా చూపే సినిమాలు వచ్చిన మాట నిజమేనని, అలాంటి విషయాలను మరవద్దని సూచించారు.



# హైకోర్టులో కేసీఆర్, హరీశ్‌రావుకు బిగ్ రిలీఫ్..

**మొదటి పేజీ తరువాయి**

పిటిషన్‌పై విచారణ జరుగుతుండగా.. తాజాగా ఆ నోటీసులను సస్పెండ్ చేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. ఈ కేసు తదుపరి విచారణను ధర్మాసనం జనవరి (2025)7వ తేదీకి వాయిదా వేసింది.కాగా, మేడిగడ్డ బ్యారేజీ కూలిపోవడానికి ప్రధాన కారణం కేసీఆర్, హరీశ్ రావు, తదితరులని పేర్కొంటూ నాగవెల్లి రాజలింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి మెజిస్ట్రేట్ కోర్టులో ప్రైవేట్ పిటిషన్ దాఖలు చేశారు.అయితే ఈ అంశం తమ పరిధిలోకి రాదని మేజిస్ట్రేట్ కోర్టు పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో రాజలింగమూర్తి జిల్లా కోర్టును ఆశ్రయించి రివిజన్ పిటిషన్ దాఖలు చేయడంతో ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన భూపాలపల్లి జిల్లా కోర్టు కేసీఆర్, హరీశ్ రావు, తదితరులకు నోటీసులు జారీ చేసింది. కాగా.. రివిజన్ పిటిషన్‌ను స్వీకరించే అధికారం భూపాలపల్లి జిల్లా కోర్టుకు లేదని వారు హైకోర్టులో పిటిషన్ వేశారు. తాజాగా ఈ పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం భూపాలపల్లి జిల్లా కోర్టు జారీ చేసిన నోటీసులను కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది.

# ఎన్‌ఆర్‌ఎస్సీ కార్యాలయానికి హైడ్రా కమిషనర్..

**మొదటి పేజీ తరువాయి**

సర్వే ఆఫ్ తెలంగాణ, గ్రామీణ మ్యాప్‌ల నుంచి సమాచారాన్ని సేకరించిన హైడ్రా.. ఎన్‌ఆర్‌ఎస్సీ వద్ద ఉన్న హై రిజల్యూషన్ శాటిలైట్ ఇమేజీల ద్వారా మరింత స్పష్టమైన సమాచారం తెలుస్తుందని కమిషనర్ తెలిపారు..ఎన్‌ఆర్‌ఎస్సీ శాటిలైట్ ఇమేజీలు ద్వారా చెరువులు, ప్రభుత్వ స్థలాలు, పార్కులు, రహదారులు, నాలాల ఆక్రమణలపై కచ్చితమైన సమాచారాన్ని సేకరించేందుకు హైడ్రా చర్యలు చేపట్టనుంది. చెరువుల పరిరక్షణలో ఎన్‌ఆర్‌ఎస్సీ కూడా భాగస్వామ్యం కావాలని హైడ్రా కమిషనర్ కోరారు. హైడ్రాతో భాగస్వామ్యం కావడానికి ఎన్‌ఆర్‌ఎస్సీ డైరెక్టర్ అంగీకరించారు. 1973 నుంచి 2024 వరకూ ఎక్కువ వర్షపాతం నమోదైన డేటా ఆధారంగా అప్పటి శాటిలైట్ ఇమేజీల ద్వారా చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లను గుర్తించేందుకు హైడ్రా చర్యలు తీసుకోనుంది.

# అదానీతో చేసుకున్న ఒప్పందాలను వెంటనే రద్దు చేయలేం : రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణలో అదానీ పెట్టుబడుల ఒప్పందాల రద్దుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.మంగళవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో యాదవరెడ్డి పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. యాదవరెడ్డి రాసిన 'నట్స్ అండ్ బోల్ట్స్ ఆఫ్ వార్ అండ్ పీస్' పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అదానీ పెట్టుబడుల ఒప్పందాలను వెంటనే రద్దు చేయలేమన్నారు.గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను ఒక్క సంతకంతో రద్దు చేసే పరిస్థితి ఉండదన్నారు. అనంతరం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. చైనా రెండు వేల కిలోమీటర్ల మేర భారత భూభాగాన్ని ఆక్రమించిందని, దీనిపై మాట్లాడేందుకు ఎవరికీ ధైర్యం చాలడం లేదన్నారు. భారత్ కోల్పోయిన భూమి, మణిపూర్ అంశాలపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని డిమాండ్ చేశారు.



మోదీ ప్రధాని అయ్యాక ప్రైవేటు పెట్టుబడులు పెరిగాయని ఆరోపించారు. ప్రైవేటు సంస్థల పెట్టుబడులపై విస్తృతంగా చర్చ జరగాలని పిలుపునిచ్చారు.

# అల్లు అర్జున్ పై కేసు వెనక్కి.. శ్రీతేజ్ తండ్రి సంచలన ప్రెస్ మీట్!

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

మైత్రీ మూవీస్ నుంచి రూ.25 లక్షలు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రూ.25 లక్షలు, అల్లు అర్జున్ నుంచి రూ.10 లక్షల డీడీ అందిందని శ్రీతేజ్ తండ్రి భాస్కర్ తెలిపారు. ఈ రోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అల్లు అర్జున్ టీం సభ్యులు ఘటన జరిగిన రెండో రోజు నుంచి స్పందన వచ్చిందన్నారు. అల్లు అర్జున్ అరెస్ట్ అవుతారని తెలియడంతో సానుభూతితోనే కేసును వాపస్ తీసుకుంటానని చెప్పానన్నారు. అల్లు అర్జున్ వాళ్ల మేనేజర్లు నిత్యం వచ్చి వివరాలు తీసుకుంటున్నారన్నారు. బాబు నిన్నటి నుంచి కళ్లు తెరుస్తున్నాడన్నారు. కోలుకోవడానికి సమయం పడుతుందని వైద్యులు చెబుతున్నారన్నారు. నెల నుంచి 6 నెలలు పట్టొచ్చని డాక్టర్లు చెబుతున్నారన్నారు. ఇప్పుడు ఐసీయూ నుంచి ప్రత్యేక గదిలోకి షిఫ్ట్ చేశారన్నారు. ఇదిలా ఉంటే.. అల్లు అర్జున్‌సంధ్య థియేటర్ కేసు వ్యవహారంలో ఈ రోజు అనేక కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. చిక్కడపల్లి పోలీసులు దాదాపు 2 గంటల పాటు అల్లు అర్జున్‌ను విచారించారు. ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించారు. మరో వైపు అల్లు అర్జున్ ప్రధాన బౌన్సర్ ఆంటోనీని అరెస్ట్ చేశారు. ఆంటోని ఘటన జరిగిన రోజు పోలీసులతో దురుసుగా ప్రవర్తించినట్లు తెలు



స్తోంది. తొక్కిసలాట జరగడానికి ఆయన ప్రధాన కారణమని గుర్తించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే ఆంటోనీ అరెస్ట్ జరిగినట్లు తెలుస్తోంది.

**శ్రీతేజ్ ను పరామర్శించిన దిల్ రాజు**

మరో వైపు తెలంగాణ ఫిల్మ్ డవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు ఈ రోజు ఆస్పత్రికి వెళ్లి శ్రీతేజ్ ను పరామర్శించారు. బాలుడి తండ్రి భాస్కర్ తో మాట్లాడారు. ప్రభుత్వానికి, సినిమాకు మధ్య వారధిగా ఉంటానన్నారు. అల్లు అర్జున్ ను కూడా కలుస్తానన్నారు. రేవతి భర్త భాస్కర్ ను ఇండస్ట్రీ కి తీసుకుని వచ్చి ఏదోక జాబ్ ఇచ్చేలా చూస్తామని భరోసానిచ్చారు.

# సీఎం రేవంత్ రెడ్డికి మహేశ్వర్ రెడ్డి బహిరంగ లేఖ..

- ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడుస్తున్నా.. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను అటకెక్కించారని లేఖలో ప్రస్తావన.

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

సీఎం రేవంత్ రెడ్డికి బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని.. గత సంవత్సరం ఆగష్టు సెప్టెంబర్ నెలలో సమ్మెకు దిగారు. అప్పటి టీపీసీసీ అధ్యక్షులు, ప్రస్తుత ముఖ్యమంత్రిగా ఉన్న తమరు వారికి సంఘీభావం తెలిపి.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వారి ఉద్యోగాలు రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడుస్తున్నా వారి సమస్యలను అటకెక్కించారని లేఖలో ప్రస్తావించారు. ఎన్నికలకు ముందు అలవికాని ఎన్నో హామీలిచ్చి ఇప్పుడు గద్దెనెక్కి ప్రజలను మోసం చేస్తున్నారు. ఎన్నికల్లో 420 హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా నెరవేర్చక పోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. ఏ ఒక్క హామీని సరిగా నెరవేర్చకపోగా ప్రజా పాలన విజయోత్సవాల పేరిట, ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారని మహేశ్వర్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

విద్యాశాఖలో పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు:

1. సమగ్ర శిక్షా ఉద్యోగులందరినీ విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులరైజ్ చేయాలి.
2. అప్పటివరకు తక్షణమే ఉద్యోగ భద్రతతో కూడిన



పే స్కేల్ ఇవ్వాలి.

3. ప్రతీ ఉద్యోగికి జీవిత భీమా 10 లక్షలు , ఆరోగ్య భీమా 10 లక్షల సౌకర్యం కల్పించాలి.
4. సమగ్ర శిక్షా లంఉద్యోగులు పదవి విరమణ చేస్తున్న వారికి మరియు చేసిన వారికి బెనిఫిట్స్ కింద రూ.25 లక్షలు ఇవ్వాలి.
5. ప్రభుత్వ మరియు విద్యాశాఖ నియామకాలలో వెయిటేజ్ కల్పించాలి.
6. సమగ్రశిక్ష ఉద్యోగులందరికీ రీ ఎంగేజ్ విధానాన్ని తీసివేయాలి.

సమగ్ర శిక్షా ఉద్యోగుల పై న్యాయమైన డిమాండ్లను తక్షణమే అమలు చేయాల్సిందిగా డిమాండ్ చేస్తున్నామని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. లేని ఎడల భారతీయ జనతా పార్టీ శాసన సభ పక్ష తరపున సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షకు మద్దతుగా నిలబడి రాబోవు రోజుల్లో నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# నైతిక విలువలకు ప్రాధాన్యత ఇచ్చిన వ్యక్తి వాజ్ పేయి..

- ఏబివి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అటల్ బిహారీ వాజ్‌పేయి స్మారకోపన్యాసం కార్యక్రమం
- పాల్గొన్న రాజ్యసభ ఎంపి సుధాన్షు త్రివేది, కిషన్ రెడ్డి, రఘునందన్ రావు, విద్యాసాగర్ రావు
- వాజ్ పేయి స్ఫూర్తితో ఈ దేశ యువత ముందుకు సాగాల్సిన అవసరం ఉంది- కిషన్ రెడ్డి
- వాజ్ పేయిని చాలా దగ్గర నుంచి చూశాను- కిషన్ రెడ్డి.

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**



ఏబివి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అటల్ బిహారీ వాజ్‌పేయి స్మారకోపన్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ ఎంపి సభ్యులు సుధాన్షు త్రివేది హాజరయ్యారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు, విద్యాసాగర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. వాజ్ పేయి స్ఫూర్తితో ఈ దేశ యువత ముందుకు సాగాల్సిన అవసరం ఉందని తెలిపారు. వాజ్ పేయి హైదరాబాద్‌కు వచ్చి వెళ్లే వరకు బాగోగులు చూసుకునే అదృష్టం తనకు దక్కిందని అన్నారు. వాజ్ పేయిని చాలా దగ్గర నుంచి చూశానని కిషన్ రెడ్డి చెప్పారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలకు వాజ్ పేయి వచ్చారు.. వాజ్ పేయి ప్రధానిగా ఉన్నప్పుడు యువ మోర్చా జాతీయ అధ్యక్షుడుగా ఉన్నానని కిషన్ రెడ్డి చెప్పారు. యువ మోర్చా జాతీయ అధ్యక్షుడిగా ప్రధాని వాజ్ పేయ్‌ని అనేకసార్లు కలిశానని పేర్కొన్నారు. వాజ్ పేయి ఉపన్యాసం కవితాత్మకంగా ఉండేదని తెలిపారు. నైతిక విలువలకు ప్రాధాన్యత ఇచ్చిన వ్యక్తి వాజ్ పేయి అని కిషన్ రెడ్డి తెలిపారు. నైతిక విలువలకు కట్టుబడిన వాజ్ పేయి ఒక్క ఓటుతో ప్రధాని పదవిని కోల్పోయారు.. అజాత శత్రువు అటల్ బిహారీ వాజ్ పేయి అన్నారు. వాజ్ పేయి ప్రధానిగా ఉన్నప్పుడు గ్రామాలకు రోడ్డు కనెక్టివిటీ పెరిగిందని కిషన్ రెడ్డి చెప్పారు.వాజ్ పేయి జాతీయ రహదారుల రూపకల్పన చేశారు.. వాజ్ పేయ్ స్ఫూర్తితో అమెరికా రోడ్లను తలదన్నేలా మోడీ అభివృద్ధి చేశారని కిషన్ రెడ్డి తెలిపారు. చిన్న రాష్ట్రాల ద్వారా వేగవంతమైన అభివృద్ధి జరుగుతుందని విశ్వసించారు.. అందరి ఆమోదయోగ్యంతో మూడు రాష్ట్రాలను ఏర్పాటు చేశారన్నారు. వాజ్ పేయి ఏర్పాటు చేసిన మూడు రాష్ట్రాల స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని కిషన్ రెడ్డి అన్నారు. ఢిల్లీ నుంచి లాహోర్ వరకు బస్సులో ప్రయాణించిన ఏకైక ప్రధాని వాజ్ పేయి అని.. తన జీవితాన్ని జాతీయ భావ సిద్ధాంతానికి అంకితం చేశారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.




# గ్రూప్3 అభ్యర్థులకు బిగ్ అలర్ట్..

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ గ్రూప్3 అభ్యర్థులకు బిగ్ అలర్ట్. ఆన్సర్ కీ తోపాటు పరీక్ష ఫలితాలను విడుదల చేసేందుకు టీజీపీఎస్సీ రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు పరీక్షకు హాజరైన లక్షల మంది అభ్యర్థులు ఫలితాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తుండగా.. కటాఫ్ మార్కులతో కూడిన జాబితాను డిసెంబర్ చివరి వారంలో రిలీజ్ చేసేందుకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్లాన్ చేసినట్లు సమాచారం. గ్రూప్3లో 1388 పోస్టుల భర్తీ కోసం కంబైన్డ్ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ ను టీజీపీఎస్సీ 2024ని నవంబర్ 17,18న విజయవంతంగా నిర్వహించిన విషయం తెలిసిందే. కాగా పరీక్ష ఫలితాలు, స్కోర్‌కార్డ్‌లు, కటాఫ్ మార్కులతో సహా డిసెంబర్ 30లోపు అధికారిక వెబ్‌సైట్ www.tspsc.gov.inలో అందుబాటులో ఉంచనుంది.

**ఎలా చెక్ చేసుకోవాలంటే..**

అభ్యర్థులు తమ సమాధానాలను సరిచూసుకుని స్కోర్‌ను అంచనా వేయడానికి వీలుగా కీ పేపర్ ను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇక అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ నుంచి ఆన్సర్ కీ, ప్రశ్నాపత్రం PDFను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ పరీక్షలో మూడు పేపర్‌లు ఉండగా ఒక్కో పేపర్ 150 మార్కులు. మొత్తంగా 450 మార్కులుంటాయి. ఇక అభ్యర్థులు TSPSC గ్రూప్3 రిజల్ట్ ఆప్షన్ పై క్లిక్ చేసి.. పరీక్ష ఫలితాలను చూడొచ్చు. ముందుగా మీ హాల్ టికెట్ నంబర్, పుట్టిన తేదీని ఎంటర్ చేసి పోర్టల్‌లోకి లాగిన్ కాగానే మీ ఫలితాలు వెల్లడవుతాయి.

**అవరోహణ క్రమంలోనే నియామకాలు..**

మరోవైపు.. గ్రూప్స్ పరీక్షల ఫలితాలు, పోస్టుల భర్తీని అవరోహణ క్రమం పాటించాలని టీజీపీఎస్సీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. గ్రూప్1 పరీక్షలు అక్టోబరు 21 నుంచి 27 వరకూ జరగగా.. గ్రూప్3 నవంబరు 17, 18 తేదీల్లో నిర్వహించారు. ఇక గ్రూప్2 పరీక్షలు మాత్రం డిసెంబర్ 15, 16 తేదీల్లో జరిగాయి. అయితే ఫలితాల విడుదల, పోస్టుల భర్తీ ప్రక్రియను మాత్రం ఈ వరుసలో కాకుండా అవరోహణ క్రమంలోనే చేపట్టేందుకు కమిషన్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. మొదటగా గ్రూప్1 ఫలితాలు విడుదల చేసి, పోస్టుల భర్తీ ప్రక్రియ చేపట్టిన తర్వాతే గ్రూప్2 ఫలితాలు విడుదల పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తి చేయనుంది. ఈ రెండు పోస్టుల భర్తీ ఆధారంగా గ్రూప్ 3 ఫలితాలు విడుదల చేసి ఖాళీలను భర్తీ చేయనుంది. మెరిట్ నిరుద్యోగ అభ్యర్థులు అవకాశాలు కోల్పోకూడదనే ఉద్దేశంతో ఈ విధానాన్ని అమలు చేయాలని భావిస్తున్నట్లు సమాచారం.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక

# యాసంగి సాగుకు పక్కా ప్రణాళిక

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**



యాసంగి పంట కోసం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. రుణమాఫీ, రైతు బీమా, పీఎం కిసాన్, విత్తనాలు, ఎరువులు, పురుగు మందుపై జిల్లా వ్యవసాయ అధికారులతో కలెక్టర్ హనుమంతరావు మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాలని సూచించారు. అర్హులైన రైతులకు రుణమాఫీ వర్తించేలా చూడాలని తెలిపారు. చనిపోయిన రైతు కుటుంబాల వారికి రైతు బీమా డబ్బులు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీఎం కిసాన్ కింద రైతులకు ఇచ్చే డబ్బులు ఎలాంటి ఆటంకం లేకుండా ఈకేవైసీ, ఆధార్ సీడింగ్ చేయించాలన్నారు. డీఏవో గోపాల్, ఏడీవో నీలిమ, ఎంఏవోఎస్లు, ఏడీవోఎస్లు పాల్గొన్నారు.

వినియోగదారులు నష్టపోకుండా సంబంధిత అధికారులు పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వనజాత అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. వినియోగదారులకు నాణ్యమైన వస్తువులు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడారు. సమావేశంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, డీఆర్డీవో నాగిరెడ్డి, వినియోగదారుల సంఘాల నాయకులు శ్రీనివాస్‌రావు, బాలేశ్వర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ జగదీశ్‌కుమార్, డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ అశ్వినీకుమార్, తూనికలు కొలతల అధికారి వెంకటేశ్వర్లు, ఏఎస్‌వో రోజారాణి పాల్గొన్నారు.



## పెట్టుబడులకు రాష్ట్రం అనుకూలం

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, పారిశ్రామిక, వాణిజ్య రంగాల్లో పెట్టుబడుల కోసం తెలంగాణలో అత్యంత అనుకూల వాతావరణం ఉందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని మలేషియా పారిశ్రామికవేత్తలను కోరారు. శ్రీధర్‌బాబు గత నెలలో మలేషియా తెలుగు మహాసభలకు హాజరైన సందర్భంగా అక్కడి పారిశ్రామికవేత్తలను రాష్ట్రానికి ఆహ్వానించారు.

ఈ మేరకు పలువురు పారిశ్రామికవేత్తలు రాష్ట్ర పర్యటనకు వచ్చారు. మలేషియా తెలంగాణ అసోసియేషన్ చొరవతో సోమవారం సచివాలయంలో మలేషియా వాణిజ్య ప్రతినిధులతో మంత్రులు శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వర్‌రావు, జూపల్లి కృష్ణారావు, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సౌర విద్యుత్ రంగం, డ్రైపోర్టుల నిర్మాణం, మురుగు నీటి శుద్ధి ప్లాంట్ల ఏర్పాటు, మహిళా పారిశ్రామికవేత్తలు, అంకుర సంస్థలకు విదేశాల్లో మార్కెటింగ్ సౌకర్యం కల్పించడంపై చర్చించారు.

**రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి**

హుస్సేన్ సాగర్‌లో పూడికతీత, మురుగు నీటి శుద్ధికోసం అత్యాధునిక సీవరేజీ ప్లాంట్ల ఏర్పాటులో పాలు పంచుకోవాలని మలేషియా పారిశ్రామికవేత్తలను మంత్రి శ్రీధర్‌బాబు కోరారు. రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న డ్రైపోర్టుల నిర్మాణంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ... ప్రస్తుతం మలేషియా నుంచి పామాయిల్ మొలకలు దిగుమతి చేసుకుంటున్నామని, అలా కాకుండా విత్తనాలు సరఫరా చేయడానికి గానీ, ఇక్కడే నర్సరీ ఏర్పాటు చేయడానికి గానీ ముందుకొస్తే సహకరిస్తామని చెప్పారు.



## అల్లు అర్జున్‌పై గరికపాటి ఘాటు వ్యాఖ్యలు..తగ్గేదేలే అంటావా

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హాట్ టాపిక్‌గా మారారు. ఆయన నటించిన 'పుష్ప 2' సినిమా ప్రీమియర్ షోస్ రోజున ఎటువంటి సమాచారం లేకుండా సంధ్య థియేటర్ దగ్గరకు వెళ్లడంతో అక్కడ భారీ తొక్కిసలాట ఏర్పడింది. ఈక్రమంలో రేవతి అనే ఓ మహిళ మరణించారు. రేవతి కుమారుడు శ్రీతేజ్ ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రి పాలయ్యాడు. ఈ విషయంలో అల్లు అర్జున్‌తో పాటు, సంధ్య థియేటర్ యాజమాన్యంపై కూడా కేసులు నమోదయ్యాయి.

ఈ ఘటనలో అల్లు అర్జున్‌పై ఎఫైర్ నమోదు కావడంతో పోలీసులు ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. భారీ ట్విస్ట్‌ల మధ్య అల్లు అర్జున్ బెయిల్‌పై బయటకు వచ్చారు. థియేటర్ దగ్గర జరిగిన తొక్కిసలాటలో మహిళ మరణించిన ఘటనను కాంగ్రెస్ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి, అసెంబ్లీ సాక్షిగా హీరో అల్లు అర్జున్‌తో పాటు, ఇండస్ట్రీ పెద్దలపై విమర్శలు గుప్పించారు. తాను సీఎంగా ఉన్న సమయంలో ఇక మీదట ప్రీమియర్స్‌కు, టికెట్ల రేట్ల పెంపు ఉండదని అనుమతి ఇవ్వబోనని తేల్చిచెప్పారు.

వంత్ రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా అల్లు అర్జున్ మీడియా సమావేశం నిర్వహించారు. దీంతో ఈ వివాదం మరింత పెద్దగా మారింది.అయితే సంధ్య థియేటర్ దగ్గర ఘటనలో అల్లు అర్జున్ తీరుపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. రేవతి మరణానికి అల్లు అర్జునే కారణమని ప్రభుత్వం విమర్శలు గుప్పిస్తోంది. తాజాగా అల్లు అర్జున్‌పై ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆయన మాట్లాడుతూ..తగ్గేదేలే అంటావా..రేపు ఓ పిల్లవాడు ఎవరినైనా కొట్టి తగ్గేదేలే అంటాడు... దానికి ఎవరు బాధ్యులు అని గరికపాటి ప్రశ్నించారు. తగ్గేదేలే అని ఒక హరిశ్చంద్రుడు లాంటి గొప్పవారు అనాలి. అంతేగాని ఒక స్మగ్లర్ అనడమేంటి..? దీనివల్ల సమాజంలో నేరాలు పెరిగిపోతాయి. ఆ హీరోని, డైరెక్టర్‌ని నా ముందుకు రమ్మను కడిగి పారేస్తానంటూ ఓ రేంజ్‌లో పుష్ప 2 మూవీపై గరికపాటి ఫైర్ అయ్యారు.



## ముప్పారం గ్రామంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం

**స్టేషన్ ఘనపూర్ ,తెలంగాణ ముచ్చట్లు:**

నియోజక వర్గము లోని ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలోనీ ఎస్సీ కాలనీలో ఈ 69 తెలుగు గళం న్యూస్ సంస్థ ఆధ్వర్యంలో స్టేట్ బ్యూరో ఎం డీ సలీం,హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అనిల్ రాజ్ ల సహకారంతో పేద దళిత వృద్ధులకు,వితంతువులకు సమాజ సేవలో భాగంగా ముఖ్య అతిధుల చేతుల మీదుగా దుప్పట్లు పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీడీవో అనిల్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ

చలి కాలంలో ఆరోగ్య పరమైన సమస్యలు వస్తాయని మానవతా దృక్పథంతో బడుగు బలహీన వర్గాలకు ఈ69 తెలుగు గళం న్యూస్ యాజమాన్యం తరుపున దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం హర్షించ దగ్గ విషయమనిఅన్నాడు.ఈ మహత్తరమైన కార్యక్రమంలో పాల్గొనడం చాలాసంతోషంగా ఉందని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరు చేయాలని కోరారు

.ఈ కార్యక్రమంలో ఎంపిఓ సయ్యద్ అఫ్జల్,ఎస్సై నరసింహా రావు,ఏ.ఎస్సై సమ్మిరెడ్డి,గ్రామ కార్యదర్శి సురేష్, పెన్ గన్ ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల రమేష్,ఘంటరావం రిపోర్టర్ చిట్యాల రమేష్,వివేకా సమయం రిపోర్టర్ అన్నం లక్ష్మి నారాయణ,ఈ 69 ధర్మసాగర్ మండల్ రిపోర్టర్ స్టీఫెన్ రాజ్, వర్ధన్నపేట్ రిపోర్టర్ వలిమ పాషా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చామల మహేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ గొల్లపల్లి వెంకటరాజ్యం,మాజీ ఎంపీటీసీ పెద్ది శ్రీనివాస్,కడియం యువసేన కన్వీనర్ కోతి సాంబరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిట్యాల భరత్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ కార్యదర్శి కందుకూరి అజయ్,బీఆర్ఎస్ మహారాజ్ సంఘం అధ్యక్షుడు కందుకూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కందుకూరి దయాకర్,మాతంగి జైపాల్,సిద్దెంకి సుమన్, కందుకూరి వెంకటేశం,మాచర్ల అనిల్,గ్రామ యువకులు ముఖ్య అతిథులుగా పాల్గొని దుప్పట్లు పంపిణీ చేశారు.అనంతరం ముఖ్య అతిథులుగా వచ్చిన వారికి ఈ 69 రిపోర్టర్లు సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఈ 69 తెలుగు గళం న్యూస్ సంస్థ కృతజ్ఞతలు తెలపడం జరిగింది.



## ప్రకృతి సాగుకు ప్రణాళిక సిద్ధం

**జమ్మికుంట, ,తెలంగాణ ముచ్చట్లు:**

పెరుగుతున్న జనాభాతో ఆహారఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతోంది. వీటి కొరతను తీర్చేందుకు అధిక పంట దిగుబడికి.. రసాయన మందులను విచ్చలవిడిగా వాడుతుండటంతో నేల నిస్సారమవుతుంది. ఈ క్రమంలో ప్రకృతి వ్యవసాయం వైపు రైతాంగాన్ని మళ్లించేందుకు రాష్ట్రంలో మొదటిసారి జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్‌ను.. అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ (బెంగుళూరు) సహకారంతో ప్రారంభించారు. జిల్లాలోని జమ్మికుంట, సైదాపూర్ మండలాల్లోని 19 గ్రామాల్లో ప్రకృతి సాగును చేపట్టేందుకు 6,150మంది రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.

**రూ.3.45 కోట్ల ఫౌండేషన్ నిధులు**

జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో గత నెల 5న ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్‌ను.. తెలంగాణ రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి, ఐసీఏఆర్ డైరెక్టర్ డాక్టర్ షేక్ మీరా ప్రారంభించి.. జీవ వనరుల తయారీ కేంద్ర భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ముందు తరాలకు సారవంతమైన భూమినివ్వటం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందుకోసం రైతులను గ్రూపులుగా విభజించారు. ఇందుకు సహకారంగా అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ రూ.3.45 కోట్ల నిధులు కేటాయించింది.

**మూడేళ్ల ప్రణాళికతో..**

ఈ సాగుపై రైతాంగానికి అవగాహన కల్పించేందుకు క్షేత్రస్థాయిలో 37 మంది సిబ్బందికి అవసరమైన శిక్షణను స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో చేపట్టారు. ఎంపిక చేసిన గ్రామాల్లో రైతుల వ్యవసాయ క్షేత్రాల పరిశీలన, సాగుకు అవసరమైన ఎరువుల తయారీ, కషాయాలు ఇతర అంశాలపై అవగాహన కల్పించనున్నారు. ఫలితాలు సాధించేందుకు మూడేళ్ల ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు.

**ఈ పంటలతో మెరుగైన ఆరోగ్యం**

సహజ సిద్ధంగా తయారు చేసుకునే బీజామృతంతో విత్తనశుద్ధి.. భూసారాన్ని పెంచేందుకు భూమిలో సూక్ష్మజీవుల అభివృద్ధికి ఘన, ద్రవ జీవామృతాలను వినియోగించనున్నారు. ఆరుతడి పంటల్లో నీటి సంరక్షణకు అచ్చాదన (మల్చింగ్) పాటించడం వంటి ప్రధాన అంశాలుగా రంగం సిద్ధం చేస్తున్నారు. సస్య రక్షణకు ఆవు మూత్రం, పేడ, పొలాల్లో లభించే చెట్ల ఆకులతో కషాయాలను వినియోగించడంతో ఆరోగ్యకర పంటలు పండించే లక్ష్యంగా ప్రణాళిక తయారుచేశారు.

**క్షేత్రస్థాయిలో శ్రీకారం..**

అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ చేయూత, జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో 6,150 మంది రైతులను ప్రకృతి సాగు చేపట్టేందుకు ఎంపిక చేశాం. ఇప్పటికే రైతులకు శిక్షణ, క్షేత్రస్థాయిలో సాగు చేపట్టేందుకు శ్రీకారం చుట్టాం.

## మహిళా ఓటర్లే అత్యధికం

**సూర్యాపేట తెలంగాణ ముచ్చట్లు:**

జిల్లాలో పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల వివరాలను అధికారులు తాజాగా మరోసారి ధ్రువీకరించారు. జిల్లాలో 23 మండలాలు, అయిదు మున్సిపాలిటీల్లో మొత్తం 1205 కేంద్రాలు ఉండగా, అందులో 10,08,120 ఓటర్లు ఉన్నారు. వీరిలో మహిళా ఓటర్లు 23,171 మంది అత్యధికంగా ఉన్నారు. జిల్లాలో ఎక్కువగా ఓట్లు నమోదు కావడంతో వాటిని పరిశీలించి తొలగించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. అంతేకాకుండా మరణించిన వారి ఓట్లను జాబితా నుంచి కుటుంబ సభ్యుల అనుమతితో తీసివేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. నవంబరు నెలలో 9, 10, 23, 24 తేదీల్లో నిర్వహించిన ప్రత్యేక శిబిరాల్లో ఫారం6కు 216, ఫారం7కు 43, ఫారం 8కు 129 మొత్తం 388 దరఖాస్తులు అందాయి. ఇప్పటి వరకు ఫారం6, 7, 8కు 15,726 దరఖాస్తులు రాగా అందులో 12,916 దరఖాస్తులకు ఆమోదించారు. 2,761 దరఖాస్తులను తిరస్కరించగా మిగిలిన 49ను విచారిస్తున్నారు. జిల్లాలో కొత్తగా నమోదైన ఓటర్లకు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎపిక్ కార్డులు పంపిణీ చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. త్వరలో జరిగే పంచాయతీ ఎన్నికలకు సంబంధించి అధికారులు ముమ్మరంగా చర్యలు తీసుకుంటున్నారు.

## విద్యుత్ చార్జీలు పెంచడం లేదు : ముషారఫ్ ఫారుఖీ

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచబోతున్నారని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫారుఖీ స్పందించారు. విద్యుత్ చార్జీలను పెంచడం లేదని, సామాన్యులపై భారం వేయడం లేదని ముషారఫ్ ఫారుఖీ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన హైదరాబాద్ లోని విద్యుత్ నియంత్రణ భవన్ లో మాట్లాడుతూ..హెచ్ టీ 11కేవీ వినియోగదారులపై కూడా చార్జీల భారం పడదని వెల్లడించారు. అలాగే ఈవీ చార్జింగ్ స్టేషన్లకు ఫిక్స్డ్ చార్జీలు ఉండబోవని, వారిని ప్రోత్స హించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. కేవలం 300 యూనిట్లు పైబడిన వారికి మాత్రమే ఫిక్స్ చార్జీలు పెంచుతున్నట్లు తెలిపారు. శాఖ పరిధిలో ఫ్యూస్, ఇతర సామాగ్రి మిస్సింగ్ అవుతున్నాయని, అలా జరగకుండా ఉండేందుకు దానికోసం ప్రత్యేకంగా యాప్ రూపొందిస్తున్నామన్నారు. కాగా, రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచబోతున్నట్లు ఇటీవల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. అంతేకాదు, కరెంట్ చార్జీల పెంపు ప్రతిపాదనలను తిరస్కరించాలని కోరుతూ విద్యుత్ నియంత్రణ మండలికి మాజీ మంత్రి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.



## గురుకుల పాఠశాల విద్యార్థులతో మంత్రి పొన్నం రాత్రి భోజనం

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం చేశారు. తన సొంత నియోజకవర్గమైన హుస్నాబాద్ పర్యటనలో ఉన్న ఆయన.. స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు వెళ్లారు. ఈ సందర్భంగా హాస్టల్ లో విద్యార్థులకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో విద్యార్థులకు పెడుతున్న ఆహారాన్ని పరిశీలించిన ఆయన.. విద్యార్థులతో కలిసి హాస్టల్ లోనే భోజనం చేశారు. ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త మెనూను టించి విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అధికారులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి హాస్టల్‌లోనే సరదాగా కాసేపు గడిపారు. ఈ సందర్భంగా జీవితంలో లక్ష్య చేదనలో ఎలా ముందుకు వెళ్ళాలి అని కథలు, స్టోరీలు చెప్పి విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపారు. అంతేగాక వారితో కలిసి పాటలు పాడి, స్టోరీస్ చెప్పిన విద్యార్థినులను అక్కడే సత్కరించారు. ఇక విద్యార్థులంతా గొప్ప చదువులు చదివి తల్లి దండ్రులకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకొని రావాలని మంత్రి ఆకాంక్షించారు.

## మెట్రో ప్రయాణికులకు గుడ్ న్యూస్.. ఇకపై మెట్రో కార్డు వాడాల్సిన అవసరం లేదు..

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**



ప్రతిరోజు మెట్రోలో ప్రయాణించే ప్రయాణికులకు మెట్రో కార్డు అనేది అవసరం. టెన్ పర్సెంట్ డిస్కౌంట్‌తో పాటు టికెట్ కౌంటర్ వద్ద క్యూ లైన్‌లో నిలిచిన అవసరం లేకుండా మెట్రో కార్డు ఉపయోగపడుతుంది. అయితే చాలామంది ప్రయాణికులకు ఈ మెట్రో కార్డు కొన్ని చేదు అనుభవాలను కూడా మిగులుస్తోంది. కార్డును కామన్‌గా ప్రయాణికులు పర్సులోనూ, ఫోన్ పౌచ్ వెనకాలను పెట్టుకుంటూ ఉంటారు

హైదరాబాదులో మెట్రో రైల్ చాలామంది జీవితాల్లో ఒక భాగంగా మారిపోయింది. పొల్యూషన్, సౌండ్, రిస్క్ లేని స్పీడ్ జర్నీ కోసం లక్షల మంది మెట్రోను వాడుతున్నారు. ప్రతిరోజు మెట్రోలో ప్రయాణించే ప్రయాణికులకు మెట్రో కార్డు అనేది అవసరం. టెన్ పర్సెంట్ డిస్కౌంట్‌తో పాటు టికెట్ కౌంటర్ వద్ద క్యూ లైన్‌లో నిలిచిన అవసరం లేకుండా మెట్రో కార్డు ఉపయోగపడుతుంది. అయితే చాలామంది ప్రయాణికులకు ఈ మెట్రో కార్డు కొన్ని చేదు అనుభవాలను కూడా మిగులుస్తోంది. కార్డును కామన్‌గా ప్రయాణికులు పర్సులోనూ, ఫోన్ పౌచ్ వెనకాలను పెట్టుకుంటూ ఉంటారు. కొన్ని రోజులకు అది విరిగిపోవడం, లేదా చిన్నపాటి స్క్రాచెస్ పడిన పని చేయకుండా ఉండడం అత్యవసర సమయంలో మళ్లీ క్యూ లైన్‌లో నిల్చడం చిరాకు పుట్టిస్తుంది. దీంతోపాటు మెట్రో కార్డు రీఛార్జ్ చేయాల్సిన ప్రతిసారి మళ్లీ కౌంటర్‌కు వెళ్లాల్సిందే, లేదా ఏదైనా థర్డ్ పార్టీ యాప్ ద్వారా రీచార్జ్ చేసుకోవాలి. కానీ త్వరలోనే ఈ చిక్కులు వీడనున్నాయి. ఇప్పటికే ఢిల్లీ మెట్రోలో డీఎంఆర్సీ అనే యాప్ ప్రవేశపెట్టారు. ఇందులో ఎప్పటికప్పుడు ఏదైనా యూపీఐ యాప్ ద్వారా రీచార్జ్ చేసుకొని డైరెక్ట్‌గా వాడుకోవచ్చు.

ఇప్పుడు ఎలా అయితే మెట్రో కార్డు ఎంట్రెన్స్ టాప్ చేస్తున్నామో.. అలాగే ఈ యాప్ ఓపెన్ చేసి అక్కడున్న కెమెరాకు టాప్ చేస్తే సరిపోతుంది. మీ అకౌంట్లో నుంచి జర్నీకి సంబంధించిన డబ్బులు కట్ అయిపోతుంది. ఈ యాప్ వాడిన అదే డిస్కౌంట్‌ను మెట్రో ప్రయాణికులకు ఇచ్చేస్తుంది. ప్రత్యేకంగా గుర్తుపెట్టుకుని మెట్రో కార్డును క్యారీ చేయాల్సిన అవసరం లేదు. ఇందులో ఎప్పటికప్పుడు బ్యాలెన్స్ చూపియడంతో పాటు మీ ట్రిప్ హిస్టరీని కూడా చూపిస్తుంది. ఏ టైం కి ఎక్కడ చెకింగ్ అయ్యారు, ఏ స్టేషన్లో ఎప్పుడు దిగారు అనే పూర్తి వివరాలను యాప్‌లో చూసుకోవచ్చు. రీఛార్జ్ కూడా విత్ ఇన్ సెకండ్స్‌లో చేసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతానికి ఢిల్లీలో యాప్ ద్వారా లక్షల మంది ప్రయాణికులు హ్యాపీ జర్నీ చేస్తున్నారు. త్వరలోనే హైదరాబాద్ మెట్రోలో కూడా ఇలాంటి మొబైల్ అప్లికేషన్ రానుంది. ఇప్పటికే దీన్ని మెట్రో అధికారులు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. న్యూ ఇయర్లో ప్రయాణికులకు న్యూ ఎక్స్పీరియన్స్ ఇవ్వడానికి సిద్ధమవుతుంది.

## రాష్ట్రంలో ఊహించని రీతిలో పెరిగిన సన్న రకం

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**



వడ్లు.. ఫలించిన ప్రభుత్వం 'బోనస్' హామీ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన 'బోనస్' గ్యారంటీతో ఈ సీజన్‌లో వరి సాగు విస్తీర్ణం, దిగుబడి, కొనుగోళ్ళు గణనీయంగా పెరిగాయి. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో మొత్తం 66.78 లక్షల ఎకరాల్లో వరి సాగు నమోదు కాగా అందులో 61శాతం (40.55 లక్షల ఎకరాల్లో) సన్న రకానికి చెందిన పంట కాగా దొడ్డు రకం కేవలం 26.23 లక్షల ఎకరాలకే పరిమితమైంది. గతేడాది ఖరీఫ్ సీజన్‌లో సన్నం రకం సాగైన విస్తీర్ణం కేవలం 38 (25.05 లక్షల ఎకరాలు) శాతమే. సన్న వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించటంతో ఈసారి సన్న రకాల వరి సాగు విస్తీర్ణం అనూహ్యంగా పెరిగింది.సన్న వడ్లకు బోనస్ రూపంలో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటిదాకా రూ.939 కోట్లను చెల్లించింది. తెలంగాణ వ్యాప్తంగా 8,318 కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం సేకరించిన 47.01 లక్షల టన్నుల ధాన్యానికి దాదాపు 8.84 లక్షల మంది రైతులకు రూ.19,149 కోట్లను చెల్లించింది. సన్నాలకు బోనస్ పేమెంట్ దీనికి అదనం. సన్న వడ్లను సాగుచేసిన సుమారు 3.36 లక్షల మంది రైతులు బోనస్ రూపంలో రూ.939 కోట్లను అందుకోవాల్సి ఉండగా ఇప్పటికే రూ.591 కోట్లను అందుకున్నారు.

**ఈసారి రికార్డ్ స్థాయిలో దిగుబడి**

గతేడాదితో పోలిస్తే దాదాపు 6 లక్షల టన్నుల వరకు ఈసారి అధికంగా దిగుబడి అయింది. ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం (దొడ్డు, సన్న రకాలు కలిపి) విలువ రూ.10,903 కోట్లు కాగా రూ.10,149 కోట్ల మేర చెల్లింపులు పూర్తయ్యాయి. ఈసారి పౌర సరఫరాల విభాగం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో ఈదురు గాలులు, అకాల వర్షాలకు రైతులు కష్టపడి పండించిన పంటకు నష్టం వాటిల్లలేదు.కొనుగోలు కేంద్రాల ద్వారా జరిగిన ధాన్యం సేకరణలో కామారెడ్డి, నిజామాబాద్, మెదక్, జగిత్యాల, పెద్దపల్లి, సిద్ధిపేట జిల్లాలు ముందు వరుసలో ఉన్నాయి. సన్న రకం వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించడంతో రైతులు ఆ సాగువైపే మొగ్గు చూపారు. ఈ కారణంగానే దొడ్డు రకంతో పోలిస్తే సన్నాల సాగు గణనీయంగా పెరిగింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందే డిక్లరేషన్, మేనిఫెస్టోల ద్వారా వరి పంటకు రూ.500 బోనస్ (క్వింటాల్‌కు) కాంగ్రెస్ స్పష్టమైన హామీ ఇచ్చింది. దాన్ని విశ్వసించిన రైతులు సన్నాల సాగుపై ఆసక్తి చూపారు. దిగుబడి కూడా పెరగడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆ హామీని పకడ్బందీగా అమలు చేసింది.

**కాళేశ్వరం నీరు పారకపోయినా..**

ఒకవైపు రైతులకు పంట రుణాల మాఫీ, మరోవైపు సంక్రాంతి నుంచి రైతు భరోసా సాయం విడుదల హామీ, ఇంకోవైపు సన్నాలకు ప్రత్యేకంగా (కనీస మద్దతు ధరకు అదనంగా) క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ ఇవ్వడంతో గతేడాదితో పోలిస్తే దిగుబడి, ధాన్యం సేకరణ మెరుగుపడింది. కాళేశ్వరం ప్రాజెక్టు నీటి ద్వారానే సాగు విస్తీర్ణం పెరిగిందని, పంజాబ్ రాష్ట్రంతో పోటీపడేలా ధాన్యం దిగుబడిలో తెలంగాణ రికార్డ్ సృష్టించిందంటూ గత ప్రభుత్వం గొప్పలు చెప్పుకున్నా ఆ ప్రాజెక్టు నుంచి చుక్క నీరు రాకపోయినా, కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలతో గతేడాదితో పోలిస్తే దిగుబడి పెరిగింది.

రాష్ట్రంలో పెరిగిన వరి సాగు విస్తీర్ణానికి, కాళేశ్వరం నీటికి సంబంధం లేదని ఈ దిగుబడులతో స్పష్టమైంది. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై ప్రతిపక్ష బీఆర్ఎస్ ఎన్ని విమర్శలు చేసినా గతేడాది కంటే ఈసారి పెరిగాయి. సన్నాల సాగు విస్తీర్ణంతో పాటు దిగుబడి కూడా పెరిగిన కారణంగా సంక్రాంతి నుంచి రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీకి మార్గం సుగమమైంది. హాస్టల్ విద్యార్థులకు కూడా సన్న బియ్యమే సరఫరా కానున్నది.



## యుద్ధప్రాతిపదికన మున్నేరు రిటైనింగ్ వాల్ పనులు

- మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

వరద ముంపునుంచి ఖమ్మం ప్రజలకు శాశ్వతంగా విముక్తి కల్పించేందుకు గాను చేపట్టిన మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు సచివాలయంలో రిటైనింగ్ వాల్ పనుల పురోగతిపై ఇరిగేషన్ అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా, స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇఎన్‌సీ అనిల్ కుమార్ తదితరులు పాల్గోన్నారు. ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ మున్నేరు ముంపు నుంచి ఖమ్మం పట్టణాన్ని కాపాడేందుకు నదికి ఇరువైపులా ఆర్ సిసి కాంక్రీట్ గోడలు నిర్మిస్తున్నామని, ఖమ్మం నగరంలో ముంపునకు అవకాశం లేకుండా సరైన మార్గంలో వరద ప్రవాహాన్ని నడిపించేందుకు సరైన డిజైన్ తో వాల్ నిర్మించాలని అధికారులకు సూచించారు. వాల్ నిర్మాణపనులు మరింత వేగం పెరగాలని ,నెలలో రెండు సార్లు స్వయంగా తానే పర్యవేక్షిస్తానని అన్నారు. ఈ వాల్ నిర్మాణానికి అవసరమయ్యే భూ సేకరణను చేపట్టాలని ఇందుకు సంబంధించి రెండు, మూడు రోజుల్లో ఖమ్మం జిల్లాలోని అధికారులతో సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. వాల్ నిర్మాణానికి ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. 1969 నుంచి 2024 సెప్టెంబర్ వరకు వచ్చిన వరదలను దృష్టిలో పెట్టుకొని వాల్ నిర్మించాలని అన్నారు. ఇటు ఖమ్మం అటు పాలేరు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలకు సౌకర్యం కల్పించేలా సుమారు 23 కిలోమీటర్ల మేర వాల్ నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు.





## మినిమం టైం స్కేల్ వర్తింపు చేయాలి

- డిగ్రీ కళాశాల అతిధి అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షులు పేరెల్లి శ్రీను
- తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు రాష్ట్ర డిగ్రీ కళాశాల అతిధి అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో వినతి
- సానుకూలంగా స్పందించిన డిప్యూటీ సీఎం

**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**

గత 10 సంవత్సరాలుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిధి అధ్యాపకులుగా పని చేస్తున్న వారికి "మినిమం టైం స్కేల్" వర్తింపచేయాలని ఖమ్మం జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అతిధి అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షులు పేరెల్లి శ్రీను కోరారు. జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్కను మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అతిధి అధ్యాపకుల బృందం కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత 10 సంవత్సరాలుగా ఈ వ్యవస్థలో పనిచేస్తున్నామని, గంటల ప్రాతిపదికన వేతనాలు చెల్లించటం వల్ల తాము తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందులను ఎదుర్కుంటున్నామని, దీనివల్ల అప్పులు పాలవుతున్నామన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరిరక్షణలో అతిధి అధ్యాపకులు ప్రధాన భూమిక పోషిస్తున్నారని అన్నారు. కళాశాలల అడ్మిషన్స్ పెంచటంలో, విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాదించటంలో, విద్యార్థులు ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందడంలో చేస్తున్న మా కృషికి ప్రభుత్వం ఆదరించాలని కోరారు. ఎన్నికలకు ముందు హనుమకొండ సభలో ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తాము అధికారంలోకి రాగానే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న వారందరికీ మినిమం టైం స్కేల్ వర్తింపు చేసి నెలకు 50,000 జీతంతో పాటు ఎటువంటి షరతులు లేకుండా ప్రతి సంవత్సరం ఉద్యోగాలలో కొనసాగిస్తామని ఇచ్చిన హామీని గుర్తు చేశారు. తమకి ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి త్వరగా పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముసుగు రాజీరెడ్డి, కొమ్ము జల్ అభిజిత్ దేవ్, జెల్లా రాంప్రసాద్, ఖమ్మం జిల్లా జనరల్ సెక్రటరీ కొమ్ము నవీన్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మినేని వీరన్న, కోశాధికారి వనం పుల్లారావు, జిల్లా సీనియర్ అధ్యాపక సభ్యులు దుర్గ భవాని చౌదరి, రోహిణి, అప్పారావు, శ్రీనివాసరావు, ఉపేందర్, షాహీన్, మహబూబ్ బకాష్, స్వప్న, సావిత్రి, బబ్లూ, లక్ష్మణ్, వినోద, శ్రీజ, శ్రీను, దుర్గాప్రసాద్, కోటేశ్వరరావు ఉషా పావని, శేఖర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిబాబు మాతృమూర్తి మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

వైరా నియోజకవర్గానికి చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు మాతృమూర్తి లక్ష్మి మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలుపుతూ మంగళవారం నాడు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ గిరిబాబు కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## అనారోగ్యంతో బాధపడుతున్న లకావత్ తార్య ని పరామర్శించిన ఎమ్మెల్యే డా తెల్లం వెంకట్రావు

**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ ముచ్చట్లు :**

బూర్గంపాడు మండలం అంజనాపురం గ్రామం చెందిన లకావత్ వెంకటేశ్వర్లు జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ వారి తండ్రిగారైన లకావత్ తార్య గత కొన్ని రోజుల నుండి మంచానికే పరిమితమై అనారోగ్యంతో తీవ్రంగా బాధపడుతున్నారని విషయన్ని తెలుసుకొని భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు కుటుంబ సమేతంగా వారి స్వగ్రామ్ అయినటువంటి అంజనాపురంలో పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించినారు.ఈ కార్యక్రమంలో లకావత్ వెంకటేశ్వర్లు లకావత్ వాలియా మునావత్ ముని బాధవత్ లాల లకావత్ చంద్రు లకావత్ పవన్ వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు





## ఆదివాసి గిరిజన సంస్కృతి సాంప్రదాయాల స్టాల్స్ లను ఏర్పాటు చేయాలి

- జిల్లా కలెక్టర్ జితిస్ వి పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**

ఇతర రాష్ట్రాల నుండి సీతారామచంద్ర స్వామి వారి తెప్పోత్సవం ఉత్తర ద్వార దర్శనానికి వచ్చే భక్తులకు ఈ జిల్లాలోని మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు వారి కల్చర్ కు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేసి ఈ కల్చర్ను ప్రపంచమంతటా విస్తరింప చేయడానికి ట్రైబల్ మ్యూజియంలో కల్చర్ కి సంబంధించిన కళాఖండాలు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.మంగళవారం నాడు భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ ప్రాంగణంలో ఉన్న ఖాళీగా ఉన్న భవనాలను వెదరు క్రాఫ్ట్ సంబంధించిన వస్తువులు అమ్మకాలు జరుపుకోవడానికి ఏర్పాట్లు చేయాలని, మ్యూజియం ప్రాంగణంలో నిర్మాణం చేపట్టే పాతకాలపు ఇండ్లలో భక్తులు సెదతీరి ఆదివాసి వంటకాలు సేవించేలా వెదురుతో తయారుచేసిన సోఫాలు కుర్చీలు అమర్చాలని అన్నారు. ప్రతి స్టాల్ లో ట్రైబల్ కు సంబంధించిన ప్రొడక్ట్స్ మాత్రమే ఉండాలని అలాగే పాత కాలం గిరిజనులు సేంద్రియ ఎరువులతో పండించిన పంటలకు సంబంధించిన తృణధాన్యాలు, ఔషధ గుణాలకు సంబంధించిన పదార్థాలు స్టాల్స్ లో ఏర్పాటు చేస్తున్నామని, భక్తులు నేరుగా వచ్చి ఆదివాసి గిరిజనులకు సంబంధించిన క్రాఫ్ట్స్ కొనుగోలు చేసి మ్యూజియంను సందర్శించి బొజ్జిగుప్ప నారాయణపేట గ్రామాలను సందర్శించి రాత్రి అక్కడ బస చేసి ట్రైబల్ కల్చర్ వీక్షించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తులు ఇక్కడ కల్చర్ను చూసి మైమరిచిపోయేలా ఘనంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. దేవస్థానము మరియు గోదావరి కరకట్టల ప్రదేశం నుండి ఐటీడీఏ ట్రైబల్ మ్యూజియం బొజ్జిగుప్ప గ్రామాలకు భక్తులు వెళ్లే విధంగా సూచిక బోర్డులను ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన అన్నారు. జనవరి 2 నుండి భక్తులకు ఆదివాసీలకు సంబంధించిన కల్చర్ అందుబాటులోకి తీసుకువచ్చి అందరూ వీక్షించేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. మ్యూజియం సర్వ సుందరంగా తీర్చిదిద్దడానికి జరుగుతున్న ఏర్పాట్లు సంబంధిత అధికారులు త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, ఐ టి డి ఎ పో సున్నం రాంబాబు, ఏసీఎంఓ రమణయ్య, ఏ టి డి ఓ అశోక్ కుమార్, తాసిల్దార్ శ్రీనివాస్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, మేనేజర్ ఆదినారాయణ, జేడియం హరికృష్ణ, ఈవో గ్రామపంచాయతీ శ్రీనివాస్, `మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి, ఐకెపి ఏపీఎంలు జగదీష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని క్రైస్తవ సోదర, సోదరీమణులకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు దైవ జనుల కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన గొప్ప మానవతావాది అని నామ పేర్కొన్నారు. తన ప్రాణ త్యాగం ద్వారా సమాజానికి శాంతి సందేశం ఇచ్చారని, ఎన్ని కష్టాలు ఎదురైనా శాంతి మార్గంలోనే పయనించారని ఆయన గుర్తుచేశారు. ఏసుక్రీస్తు బోధించిన ప్రేమ, దయ, కరుణ విలువలు ప్రతి ఒక్కరు తమ జీవితాల్లో అలవర్చుకోవాలన్నారు. ఏసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికీ లభించాలని, అందరూ సంతోషంగా జీవించాలని, ఈ క్రిస్మస్ ప్రతి ఇంటా సంతోషాన్ని నింపాలని, క్రైస్తవ సోదర, సోదరీమణులు ఆనందోత్సవాల మధ్య క్రిస్మస్ వేడుకలను జరుపుకోవాలని నామ ఆకాంక్షించారు.







## స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

- ప్రత్యేక దుస్తుల్లో ఆకట్టుకున్న చిన్నారులు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**

నగరంలోని స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ సంబరాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కటింగ్ అనంతరం పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ.. పండుగలు మత సామరస్యానికి ప్రతీకలని, ఐక్యతకు నిదర్శనమని అన్నారు. క్రిస్మస్ విశిష్టతను, జీసస్ జీవిత విశేషాలను ఆయన విద్యార్థులకు తెలియజేశారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులకు క్రిస్మస్ చెట్టు తయారీ, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. అనంతరం పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. క్రిస్మస్ విశిష్టత తెలిసేలా విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మేరి, శాంతా క్లాజ్, షెపర్డ్, వైజ్ మ్యాన్ వేషధారణలో పిల్లల ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## పోలీసు అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**

హత్య కేసులో ఆరుగురు నిందుతులకు జీవిత ఖైదు శిక్ష, మరొకరికి ఐదు సంవత్సరాలు శిక్ష పడేలా సాక్ష్యాధారాలు సేకరించి పకడ్బందిగా చర్యలు చేపట్టిన పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించి రివార్డ్ అందజేశారు. 2019 సెప్టెంబర్ 10న రాజకీయ వివాదాల కారణంగా పెనుబల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రహ్మాళకుంటలో జరిగిన హత్య కేసులో ఆరుగురికి జీవిత ఖైదు, రూ.10వేల జరిమానా, ఒకరికి ఐదేళ్ల జైలుశిక్ష రూ.5వేల జరిమానా విధిస్తూ సత్తుపల్లి కోర్టులో జిల్లా ఆరో అదనపు న్యాయమూర్తి ఎం. శ్రీనివాస్ ఇటీవల తీర్పు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఈరోజు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఇన్‌స్పెక్టర్ ముత్తు లింగయ్య, ఎస్సై వేంకటేశ్ , సిఐలు టి.రవికుమార్ , కరుణాకర్, ఎస్సై నాగరాజు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అబ్దుల్ బాషా, కోర్టు డ్యూటీ ఆఫీసర్ (కానిస్టేబుల్ ) గిరి, హోంగార్డు సురేష్‌బాబు అభినందించారు.



## సింగరేణి సివిల్ సైడింగ్ రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల రక్షణ చర్యలు పనితీరు భేష్

- ప్రశంసించిన మదన్ నాయక్ డిజిఎం ఈ అండ్ ఎం కె సి ఎస్ పి

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**

సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా కొండాపురం సీఎస్ పి నుండి తోగూడెం రైల్వే స్టేషన్ వరకు సింగరేణి ఆధ్వర్యంలో నడుస్తున్న రైల్వే లైన్ పై నిర్వహణ మరియు రక్షణ చర్యలకు సంబంధించి కాంట్రాక్ట్ కార్మికుల పనితీరు భేషుగ్గా ఉందని కొండాపురం సిఎస్ పి డి జి ఎం ఐ ఈ డి వి మదన్ నాయక్ కాంట్రాక్ట్ కార్మికులకు కితాబిచ్చారు. సింగరేణి 55 వ రక్షణ పక్షోత్వాల సందర్భంగా మంగళవారం నాడు ఆయన సింగరేణి రైల్వే ట్రాక్ లైన్ సందర్శించారు. గత నెల రోజులుగా కాంట్రాక్ట్ వర్క లందరూ సమిష్టిగా పనిచేసి రక్షణ చర్యలు చేపట్టడంతో పాటు ట్రాక్ లైన్ ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కార్మికులు చేస్తున్న పనిని గమనించి వారిలో రక్షణతో కూడుకున్న విధివిధానాలను గుర్తించి 32 సంవత్సరాలుగా పనిచేస్తున్న సీనియర్ గ్యాంగ్ మెన్స్ కే గురుమూర్తి జి నాగేశ్వరరావుకు బెస్ట్ వర్కర్స్ అవార్డు జ్ఞాపికని రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆంగోత్ మంగీలాల్ మాట్లాడుతూ కాంటాక్ట్ కార్మికులు ప్రోత్సహిస్తున్న జిఎం దుర్గం రామచందర్ గారికి సివిల్ ఏజీఎం ధనసరి వెంకటేశ్వర్లు గారికి కె సి ఎస్ పి డి జి ఎం మదన్ నాయక్ గారికి ఇంజనీర్ సందీప్ గారికి సివిల్ సూపర్వైజర్స్ ధన్యవాదాలు తెలిపారు వారు అందిస్తున్న స్ఫూర్తి తోటి మరింత పట్టుదలతో పని చేయుటకు కృషి చేస్తామని తెలియజేస్తారు ఈ కార్యక్రమంలో రైల్వే ట్రాక్ మేట్ ఏ మంగీలాల్, లైన్ మెన్ జి శ్రీనివాస్, గ్యాంగ్ మెన్స్ కే గురుమూర్తి, జి నాగేశ్వరరావు, కే నాగేశ్వరరావు, యు శివరామకృష్ణ, వి శంకర్ నాయక్ ఐ గోపి, కే నాగరాజు ఎం వెంకటేశ్వర్లు, కే శ్రీను, వై శంకర్ తదితరులు పాల్గొన్నారు

## మేఘన అభయహస్తం ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**

,పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన ఎండి నిరంజన్ గారి తండ్రి జాఫర్ మియా అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ యువ లక్ష్మణ్ నాయుడు, వేణు గోపాల్ కి తెలియజేయడం జరిగింది. వారూ వెంటనే వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే వీటికి స్పందించి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా మేఘన్న అభయహస్తం నుండి బాధితుడు కుటుంబానికి రూ.5,000 / రూపాయలు ఆర్థిక సహాయం బాదిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణ్ నాయుడు, వేణుగోపాల్, బాబు, శంకర్ గౌడ్, యాద స్వామి, ఉప్పరీ శ్రీను ,మాజీ సర్పంచ్ ప్రభాకర్ గౌడ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ వరంగల్ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

- నగర మేయర్ గుండు సుధారాణి

**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు:**

క్రిస్మస్ పండుగ సందర్భంగా గ్రేటర్ వరంగల్ నగరంలోని క్రైస్తవ సమాజానికి,దేశవిదేశాలలో స్థిరపడిన,నివసిస్తున్న తెలంగాణకు చెందిన క్రైస్తవులకు నగర మేయర్ గుండు సుధారాణి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.క్రిస్మస్ ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే గొప్ప పండుగ అని, క్రీస్తు బోధనలు నాడు,నేడు,ఎల్లప్పుడూ అనుసరణీయం,ఆచరణీయం అని మేయర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రేమ,శాంతి,కరుణ,దయ,త్యాగానికి ఏసుక్రీస్తు ప్రతీక అని ఆమె కొనియాడారు. స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి కూడా క్రిస్టియన్ సంస్థలు విద్యా,వైద్య రంగాలలో అందించిన,అందజేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# వినియోగదారుల హక్కులను కాపాడాలి

- అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**




జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు కాపాడటానికి 1986వ సంవత్సరంలో అమల్లోకి వచ్చిందని అన్నారు. ఈ చట్టాన్ని 2019లో మార్పులు చేసి, వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టంగా రూపొందించారన్నారు. వినియోగదారులు రాయితీలు, ఉచిత ప్రకటనలను ఆన్లైన్లో చూసి మోసపోవద్దు అన్నారు. ఇలాంటి మోసాలను హ్యాకర్లు గుర్తించి దోచేస్తారని, పాస్వర్డ్లను సులువుగా పెట్టుకోవద్దని, ఓటీపీలను ఇతరులతో పంచుకోవద్దన్నారు. కొనుగోలు చేసిన వస్తువు తయారీ, చిరునామా, గడువు తేదీ మరియు కస్టమర్ కేర్ నెంబర్ ను సరి చూసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. డిజిటల్ పేమెంట్లు, క్యూఆర్ కోడ్ మరియు మొబైల్ యాప్ ద్వారా చెల్లింపులు వినియోగదారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులు విత్తనాలు, మందులు కొనేటప్పుడు బోగస్ కంపెనీల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మోసానికి గురైతే వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేసి తమకు జరిగిన నష్టాన్ని తిరిగి పొందవచ్చు అని తెలిపారు. వినియోగదారులు తూకాలలో మోసపోవద్దని వస్తువు కొనుగోలు లో పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వ్యాపారస్తులు ఉపయోగించే తూనికలు కొలతలు పరికరాలకు సకాలంలో ముద్ర వేయించుకొని లైసెన్స్ తీసుకోవాలని అన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు తరచుగా రెస్టారెంట్లను తనిఖీ చేయాలని ఆదేశించారు. వినియోగదారుల హక్కులను కాపాడేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, వినియోగదారుల యొక్క సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి, పౌరసరపరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి మనోహర్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్, మరియు వాలంటరీ ఆర్గనైజర్స్ జూలూరి రఘు రామాచారి, తెలంగాణ కన్స్యూమర్ సెయింట్ ఇన్ఫర్మేషన్ రైట్స్ అవేర్నెస్ ఫోరం గుగులోతు బాలు, కన్జ్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ సభ్యులు మహమ్మద్ రియాజ్ మరియు తెలంగాణ కన్స్యూమర్ ఫోరం కొత్తగూడెం సభ్యులు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

---

### శాంతి, కరుణచూపిన
## క్రీస్తు మార్గం ఆచరణీయం

- ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు.
- ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి

**మెదక్ జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:**



ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిష్టియన్ లందరూ ఈ పండుగను సంతోషంగా, ఆహ్లాదకర వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. క్రిస్మస్ పండుగ త్యాగానికి, ప్రేమ, కరుణకు తార్కాణంగా జరుపుకుంటారని పేర్కొన్నారు. మానవ త్వాన్ని చాటే ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచాన్ని ఎంతగానో ప్రభావితం చేశాయని తెలిపారు. శాంతి, కరుణ, సహనం, ప్రేమతో జీవించిన క్రీస్తు జీవనగమనం, అన్ని వర్గాల ప్రజలకు ఆచరణీయమని ఎమ్మెల్సీ కొనియాడారు. ఆకలి తీర్చేందుకు నిర్మించిన మెదక్ చర్చి మెదక్ ప్రాంతానికే తలమానికమైందని ఎమ్మెల్సీ గుర్తు చేశారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

---



### జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు
## తెలిపిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

హనుమకొండ జిల్లా ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఈ పండుగ క్రైస్తవులకు పవిత్రమైనదని తెలిపారు. ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని జరుపుకునే క్రిస్మస్ పండుగలో క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని ఆమె పేర్కొన్నారు.

ప్రేమను పంచడం, మంచి మనసుతో సేవ చేయడం వంటి సిద్ధాంతాలు క్రీస్తు బోధనలలో ముఖ్యమని, ఈ విలువలు సమాజానికి మార్గదర్శకంగా ఉంటాయని అన్నారు. జిల్లా ప్రజలు క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకోవాలని, సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రజలందరిపై ఏసుక్రీస్తు దీవెనలు ఎల్లప్పుడూ మెండుగా ఉండాలని ఆమె అభిలషించారు.

---




### టీఎన్జీఓస్ యూనియన్
## ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

హనుమకొండ జిల్లాలో టీఎన్జీఓస్ యూనియన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యూనియన్ అధ్యక్షుడు ఆకుల రాజేందర్ నేతృత్వంలో కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో ఈ వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.క్రిస్మస్ పండుగ సందర్భంగా కలెక్టర్ కేక్ కట్ చేసి, జిల్లా ప్రజలకు, ఉద్యోగులకు, అధికారులకు, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "కలెక్టరేట్ లో పండుగలు కుటుంబసభ్యుల్లా జరుపుకోవడం ఆనందకరమైనది. ఈ వేడుకలను విజయవంతం చేసిన టీ ఎన్ జీ ఓస్ యూనియన్‌కు అభినందనలు," అని తెలిపారు.యూనియన్ అధ్యక్షుడు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ, "క్రిస్మస్ వేడుకలు కలెక్టర్ నేతృత్వంలో ఘనంగా జరగడం ఉద్యోగులందరికీ ప్రత్యేక అనుభూతిని కలిగించింది," అని పేర్కొన్నారు. అనంతరం హాజరైన వారికి క్రిస్మస్ కేక్, స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వెంకరెడ్డి, డీఆర్ఓ గణేష్, డిఆర్డిఎ పీడీ మేన శ్రీనివాస్, డిఎంహెచ్ఓ అప్పయ్య, ట్రెజరీ అధికారులు, యూనియన్ సభ్యులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



---



## ఉచిత పశు వైద్య శిబిరం

**జఫర్గడ్ ,తెలంగాణ ముచ్చట్లు:**

మండలం లోని తిడుగు గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, మరియు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమము నిర్వహించడం జరిగింది ఈ పశు వైద్య శిబిరంకు ఉప్పుగల్ పశువైద్యాధికారి డా . కాకుమాను శ్రీనాథ్ హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ..లింగనిర్ధారణ వీర్యముతో కృత్రిమ గర్భధారణ చేయించినచో ఆడ దూడలు మాత్రమే పుట్టుతాయని దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది ఈ శిబిరంనకు వచ్చిన పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది ఈ శిబిరంలో 46పశువులు రాగా 16ఎదుకు రాని 23 దూడలకు నట్టల నివారణ మందులు 4గెదేలకు కృత్రిమ గర్భధారణ 9గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారు. శిబిరంలో గోపాలమిత్ర సూపర్వైజర్ వై .రాజేశ్వర్ రావు, గోపాలమిత్రులు చిలువేరు నగేష్,కత్తుల లచ్చయ్య , గుజ్జరి రాజు,ట్రైనింగ్ గోపాలమిత్ర దివ్య,గ్రామ పాడి రైతులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

---



### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
## పర్యటన విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- ఏడుపాయాలలో ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్.

**మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ తెలంగాణ ముచ్చట్లు:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం పాపన్న పేట మండల పరిధిలోని ఏడుపాయలలో ముఖ్యమంత్రి పర్యట ఏర్పాట్లను పరిశీలిస్తూ ఇలాంటి లోటుపాటు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ చేసి బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. హెలిపాడ్ దిగే ప్రదేశాన్ని పరిశీలించారు. ఏడుపాయలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బుధవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12:40 గంటలవరకు మెదక్ పర్యటన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీఓ రమాదేవి, సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---



## మండల ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

- మాజీ ఎంపీపీ చింతా స్వప్న రవి

**మెదక్ జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:**

క్రిస్మస్ పండుగని పురస్కరించుకుని మాజీ ఎంపీపీ చింతా స్వప్న రవి టేక్మాల్ ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో పత్రిక విలేకరులతో మాట్లాడుతూ. క్రిస్మస్ పండుగని పురస్కరించుకుని యేసుక్రీస్తు ప్రపంచ సర్వమత శాంతి స్థాపన కొరకు పుట్టిన మహనీయుడు, గొప్ప శాంతి దూత అని ఆమె పేర్కొన్నారు.శత్రువులను మిత్రులుగా మార్చి వారు శాంతి మార్గంలో పయనించేలా ప్రేమను చూపారని,వారి మార్గం అందరికీ ఆదర్శనీయమని అన్నారు. మండలంలోని క్రిస్టియన్ సోదర సోదరీమణులు అందరూ క్రిస్మస్ వేడుకలను ఘనంగా, ఆనందోత్సాహల మధ్య జరుపుకోవాలని కోరారు. ప్రజలంఅందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

---

### నేడు ఏరియా హాస్పిటల్ మణుగూరు
## నందు ఉచిత కంటి వైద్య పరీక్షలు

- డా జి సంజీవరావు

**భద్రాద్రి కొత్తగూడెం ,తెలంగాణ ముచ్చట్లు :**



పినపాక,కరకగూడెం, మణుగూరు, అశ్వాపురం, గుండాల ,ఆళ్లపల్లి మండలాలలో కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి నేడు ఏరియా హాస్పిటల్ మణుగూరు నందు కంటి వైద్య పరీక్షలు నిర్వహించబడునని డా జి సంజీవరావు ఆప్తమాలజీ తెలిపారు కంటి శుక్లాలు ముదిరిన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించబడును. ఇప్పటివరకు మణుగూరు సబ్ డివిజన్ నుంచి సుమారు 225 కంటి ఆపరేషన్లు జరిగినవి ఈ కంటి ఆపరేషన్లు అన్నియును సికింద్రాబాద్ లోని పుష్పగిరి కంటి ఆసుపత్రి నందు జరిగినవి. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం వారు నిర్వహించు కంటి వైద్య శిబిరాలలో ఇక రెండు విడతలు మాత్రమే మిగిలి ఉన్నవి. ఈ నెల 26వ తారీకు మరియు 29వ తారీఖున మాత్రమే పుష్పగిరి కంటి ఆసుపత్రికి ఉచిత బస్సు ఏర్పాటు చేయడమైనది. ప్రతి విడతకి 41 మందిని మాత్రమే సికింద్రాబాద్ పుష్పగిరి కంటి ఆసుపత్రికి పంపబడును. కంటి శుక్లాలు ముదిరిన వారు ఉపయోగించుకోగలరని కోరుచున్నాము.

---




### ద్వారక వీధి ఆర్ చ్ ని రిబ్బన్ కట్ చేసి
## ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**భద్రాద్రి కొత్తగూడెం ,తెలంగాణ ముచ్చట్లు :**

మణుగూరు మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం కూనవరం గ్రామ పంచాయితీ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ ద్వారకా వీధి లో నూతనంగా నిర్మించిన ద్వారక వీధి ఆర్చ్ నూతన ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ద్వారక వీధి ఆర్చ్ ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం అనంతరం ద్వారక వీధి గ్రామస్తులతో మాట్లాడి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు గ్రామస్తులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తేగా తగు అధికారులతో మాట్లాడి తక్షణమే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు అనంతరం ఎమ్మెల్యే పాయం ని ద్వారక వీధి గ్రామ ప్రజలు శాలువాతో సత్కరించారు వీధి సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేసినారు యం ఎల్ ఏ పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి గుడిపూడి కోటేశ్వరరావు యం లోకేష్ సత్తన్న రాజు యం భాస్కర్ రావు నాగేశ్వరావు వెంకటేశ్వర్లు కృష్ణ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

---




### సమగ్ర శిక్షా ఉద్యోగులను
## రెగ్యులరైజ్ చేయాలి

- టిఫిటిఎస్ జిల్లా అధ్యక్షులు యాదగిరి
- కేజీబీవి ఉద్యోగులకు టైం స్కేల్ వర్తింపు చేయాలి
- సమగ్ర శిక్షా ఉద్యోగులను విద్యా శాఖలో విలీనం చెయాలి
- కేజీబీవీ సిఆర్ టి, ఎస్.ఓలను వెట్టి చాకిరి నుండి విముక్తి చేయాలి
- రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా రెవిన్యూ అధికారి గారికి మెమొరాండం అందజేశారు.

**మెదక్ జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:**

రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట గత 20 రోజులుగా ఆందోళన, సమ్మె నిర్వహిస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల శిభిరం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ. సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేస్తా అని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతు వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కొరకు వారు చేస్తున్న సమ్మెకు టిపిటిఎఫ్ సంపూర్ణ మద్దతను ప్రకటిస్తుందని ఆయన తెలిపారు. గత 20 సంవత్సరాలుగా విద్యా శాఖలో విధులు నిర్వర్తిస్తున్న సి ఆర్ పి లను, ఎంఐఎస్ లను కంప్యూటర్ల ఆపరేటర్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కేజీబీవీలలో పని చేస్తున్నటువంటి మహిళా ఉద్యోగులకు టైమ్ స్కేల్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.వారికి రెన్యూవల్ పద్ధతిని తొలగించి రెగ్యులర్ పద్ధతిలో నియామకం చేయాలి.ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సంగయ్య మాట్లాడుతూ సమాజంలో దళిత,గిరిజన,బహుజ పేద విద్యార్థుల కొరకు గతంలో అధికారంలో ఉన్న యుపిఎ ప్రభుత్వము ఏర్పాటు చేసిన కేజీబీవి పాఠశాల ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను నేటి కాంగ్రెస్ ప్రభుత్వము పరిష్కరించి పేద విద్యార్థులు రాబోయే పరీక్షలలో నష్టపోకుండా చూడాలని వారు కోరారు. వారి న్యాయమైన డిమాండ్ పరిష్కారం కోసం ఈ నెల 26 వ తేది నాడు టిపిటిఫ్ ఆద్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద ధర్నా కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.సమావేశ అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి గారికి మెమొరాండం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమములో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు హీరాలాల్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సురేందర్,ఇందుమతి,నాయకులు నారాయణ్ గౌడ్, శివ కుమార్ సమగ్ర శిక్షా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

---

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే దంపతులు

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**



సత్తుపల్లి పట్టణంలోని డాక్టర్ మట్టా దయానంద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పెనుబల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మల్లెల్లి రాజా కుమారుడి పుట్టినరోజు వేడుక సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేతులు మీదుగా కేక్ కట్ చేసి లక్విత్ ను ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నకేశవరావు, పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజాసంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం

- లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం పాలకుర్తి కొడకండ్ల దేవరుప్పుల మూడు మండలాలలోని వివిధ గ్రామాలకు సంబందించిన 62 మంది బాధితులకు మంజూరైన 23,45,500 రూ సీఎం సహాయనిది చెక్కులను పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ" ప్రజల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తుందన్నారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వారికి వైద్య చికిత్సల కోసం అత్యవసర సమయంలో ఆర్థిక సహాయం కోసం అవసరమైన సందర్భాల్లో సీఎం సహాయనిధి ద్వారా అందిస్తున్న సాయాన్ని వారు విశేషంగా కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి పేద కుటుంబానికి అండగా నిలబడే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని వారు వెల్లడించారు, సీఎం సహాయనిధి పథకం కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాకుండా సంక్షోభ సమయాల్లో ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. ఈ నిధి ద్వారా అనేక కుటుంబాలకు జీవనోపాధి కోసం సహాయపడుతుందని దాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రజల అవసరాలను గుర్తించి తక్షణ సహాయం అందించే ఈ విధానం రాష్ట్రంలోనే ప్రత్యేకమైనదని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారులు తమకు అందించిన సాయానికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రభుత్వానికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. చివరిగా ప్రజల సంక్షేమం కోసం మరింత సమర్థంగా పనిచేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అందరూ కలిసి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో
బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి మండల యువజన పార్టీ సీనియర్ అనుబంధ సంఘ నాయకులు మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గత ప్రభుత్వ లాగా మాటలు చెప్పే ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం మాది

- మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు

**ఆత్మకూర్ తెలంగాణ ముచ్చట్లు:**

మాయ మాటలు చెప్పి ప్రజలను నమ్మించి బిఆర్ఎస్ నేతలు అధికారంలోకి వచ్చి ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం మరిచి దోచుకున్నారని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఫ్లెక్స్లను ఏర్పాటు చేసిన అనంతరం మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, గ్రామంలో చేసిన అభివృద్ధి పనుల వివరాలను, రైతు రుణమాఫీ వివరాలను, అనేక సంక్షేమ పథకాలు వివరాలను ప్లెక్సీలు ఏర్పాటు చేశామన్నారు.1794 లక్షల రూపాయలు ప్రభుత్వం నుంచి ప్రజలకు అందాయన్నారు. అలాగే అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ గృహాలు అందించి వారికి సొంత ఇంటి కల నెరవేరుస్తామన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలో అనేక సంక్షేమ పథకాలు అందించి ఆదర్శంగా అభివృద్ధి చేస్తామన్నారు.బిఆర్ఎస్ నేత లాగా మాయ మాటలు చెప్పి మోసం చేయమని మాట అంటే తప్పేది లేదు ఇచ్చిన హామీలను అమలు పరచడమే మా లక్ష్యమన్నారు.ప్రజలకు మేము అందుబాటులో ఉంటూ సేవకుల పనిచేస్తామన్నారు.ప్రజాసేవే మా లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాలతో మండలంలోని ప్రతి గ్రామంలో ప్రజలకు అందుబాటులో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉంటున్నారు అని అన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుండెబోయిన శ్యామ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తనుగుల సందీప్, మాజీ సొసైటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు బయ్య కుమారస్వామి, గ్రామ ప్రధాన కార్యదర్శి అలువాల రవి,సొసైటీ డైరెక్టర్ బూర రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

- స్త్రీ హక్కులు పరిరక్షణపై గ్రామ సమైక్య అవగాహన ర్యాలీ

**పాలకుర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

మహిళలు చిన్నపిల్లలపై జరుగుతున్న హింసలకు వ్యతిరేకంగా పాలకుర్తి మండల కేంద్రంలోని మండల సమైక్య ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆదేశాల మేరకు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి పాలకుర్తి మండల సమాఖ్య సంఘ భవనంలో సమావేశం ఏర్పాటుకు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ"బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని 18 ఏళ్లు దాటిన తర్వాతే బాలికలకు వివాహం చేయాలన్నారు.
స్త్రీల హక్కుల పరిరక్షణకై పాటుపడాలని వరకట్న వ్యవస్థ అవగాహన కనిపించి 10 నుంచి 19 సంవత్సరాల ఆడపిల్లల డ్రాప్ పై కౌన్సిలింగ్ స్త్రీల సమానత్వం పై తదితర అంశాలపై మీటింగ్ ఏర్పాటు చేసి అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాములు ఏపిఎం నరేందర్ సీసీలు వెంకట్ యాదగిరి అనురాధ శోభ వెంకటయ్యలు జిల్లా మండల సమైక్య అధ్యక్షులు గిరగాని సుధా కార్యదర్శి ప్రమీల కోశాధికారి మమత తదితరులు పాల్గొన్నారు.





# అంబేద్కర్ అందరివాడు

- ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్
- అన్ని కులాలకు, మతాలకు వర్గాలకు ఆరాధ్య దైవం
- అంబేద్కర్ ని అవమానించడం అంటే జాతిని అవమానించినట్లే
- బడుగు బలహీన వర్గాల ప్రజలు తల ఎత్తుకొని జీవించడం బీజేపీకి నచ్చడం లేదు
- అమిత్ షా అధికార మధంతో మాట్లాడుతున్నారు
- ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసే విధంగా బిజెపి వ్యవహరిస్తుంది
- అమిత్ షా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం
- మోడీ వెంటనే అమిత్ షాతో బహిరంగ క్షమాపణ చెప్పించాలి
- క్యాబినెట్ నుండి భర్తరఫ్ చేయాలి
- అమిత్ షా తీరుపై విమర్శలు

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**



హన్మకొండ జిల్లా అంబేద్కర్ సర్కిల్ వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందరి ఆరాధ్య దైవమని, ఆయన కల్పించిన రాజ్యాంగమే ఈ దేశ ప్రజలకు స్వేచ్ఛగా జీవించే హక్కు ఇచ్చిందని తెలిపారు. "అంబేద్కర్ ని అవమానించడం అంటే మొత్తం జాతిని అవమానించినట్లే. బడుగు, బలహీన వర్గాలు అన్ని రంగాలలో ఎదగడం బీజేపీకి అసహ్యంగా మారింది," అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**అమిత్ షా వ్యాఖ్యలపై తీవ్ర నిరసన**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, ఆయన అధికార మదంతో మాట్లాడుతున్నారని కడియం శ్రీహరి ఆరోపించారు. "ప్రధాని మోడీ వెంటనే అమిత్ షాతో బహిరంగ క్షమాపణ చెప్పించాలని, ఆయనను మంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నాం," అని పేర్కొన్నారు.అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో ఇతర కాంగ్రెస్ నేతలు ఇనుగాల వెంకట్రాంరెడ్డి, పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం హన్మకొండ జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు."డాక్టర్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగం వల్లనే ఈ రోజు దేశ ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారు. ఆయన్ని అవమానించే హక్కు ఎవరికీ లేదు. ప్రజాస్వామ్య వ్యవస్థను బీజేపీ నాశనం చేయడం ఆమోదయోగ్యం కాదు," అని ఎమ్మెల్యే శ్రీహరి స్పష్టం చేశారు.



# కొత్తకొండ జాతర ఏర్పాట్లు పూర్తి చేయండి

- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి భద్రకాళి సమేత కళ్యాణోత్సవం జనవరి 10 నుండి 18 వరకు జరగనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ కొత్తకొండ ఆలయ ఆవరణలో దేవాదాయ, పోలీసు, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులతో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా త్రాగునీరు, శానిటేషన్, పార్కింగ్, విద్యుత్, వైద్య సేవలు, బార్కేడింగ్, దర్శనం ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద సరైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.జాతరలో విధులు నిర్వహించనున్న సిబ్బంది అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని పనులు సమర్థవంతంగా చేయాలని, ప్రతి సిబ్బంది హోదా మరియు వారి మొబైల్ నెంబర్లను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యేకంగా విఐపి దర్శనాలు, కార్ పాసుల జారీ విషయంలో ప్రోటోకాల్‌కు అనుగుణంగా అనుభవం కలిగిన సిబ్బందిని నియమించాల్సిందిగా సూచించారు.
భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పార్కింగ్ ప్రాంతాలు, తాత్కాలిక మరుగుదొడ్లు, త్రాగునీటి పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందించేందుకు మెడికల్ టీమ్‌ను అందుబాటులో ఉంచాలని ఆమె పేర్కొన్నారు.జాతర సందర్భంగా భక్తుల రద్దీకి అనుగుణంగా నిర్వహణలో కఠినమైన చర్యలు తీసుకోవాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి రాథోడ్ రమేష్, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, ఆలయ ఈవో కిషన్ రావు, ఏసీపీ తిరుమలరావు తదితర అధికారులు పాల్గొన్నారు.





# ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులు త్వరగా పూర్తిచేయాలి

- హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులు వేగంగా పూర్తి చేసి ప్రజల అవసరాలకు అందుబాటులోకి తీసుకురావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ప్రావీణ్య, కుడా వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాక్కడేతో కలిసి ఎల్కతుర్తి జంక్షన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "లైటింగ్, జంక్షన్ నిర్మాణ పనులను శ్రద్ధగా నిర్వహించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్వరగా పూర్తి చేయాలి," అని సూచించారు. పనుల పురోగతిని సమీక్షించడంతో పాటు, సమయానికి పూర్తి చేయడంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కుడా సిపిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్రావు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# నేడు మెదక్ చర్చికి ఎమ్మెల్సీ కవిత రాక

**మెదక్, తెలంగాణ ముచ్చట్లు**

మెదక్ చర్చి శతాబ్ది ఉత్సవాలలో పాటు క్రిస్మస్ సంబరాల్లో భాగంగా ఎమ్మెల్సీ కవిత సందర్శిస్తున్నట్లు మెదక్ బిఆర్ఎస్ నాయకులు తెలిపారు చర్చిలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించి స్థానిక పార్టీ శ్రేణులను కలవనున్నారు గతంలో ఎమ్మెల్సీ కవిత ఏడుపాయల వచ్చిన విషయం అందరికీ తెలిసిందే





# అమీత్ షాపై చర్యలు తీసుకోండి... మెదక్ కలెక్టర్కు మెమోరాండం

**మెదక్, తెలంగాణ ముచ్చట్లు:**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం కాంగ్రెస్ నాయకులు మెదక్ కలెక్టర్ మెమోరాండంసమర్పించారు ఏఐసీసీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతురావు తో పాటు పలువురు నాయకులు హోంమంత్రి పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్కు మెమరాండం సమర్పించారు

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక

# యుద్ధంలో భారీగా ఉత్తర కొరియా సైనికులు మృతి



**ఇంటర్నెట్ డెస్క్,తెలంగాణ ముచ్చట్లు:**
రష్యా తరఫున యుద్ధంలో పోరాడుతున్న ఉత్తర కొరియా సైనికులు భారీగా చనిపోవడమో, తీవ్రంగా గాయపడడమో జరిగిందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. తమ సైనికులతో జరగుతున్న పోరులో ఇప్పటికే 3000లకు పైగా సైనికులు ప్రాణాలు కోల్పోవడమే లేదా తీవ్రంగా గాయపడడమో జరిగిందన్నారు. కర్స్క్ ప్రాంతంలో జరుగుతున్న పోరాటానికి సంబంధించి ఆర్మీ కమాండర్ నుంచి తనకు ఈ మేరకు నివేదిక అందిందని జెలెన్‌స్కీ తెలిపారు. ఆ ప్రాంతానికి మరిన్ని బలగాలు, ఆయుధ సామగ్రిని పంపే అవకాశం ఉందన్నారు.రష్యా, ఉత్తర కొరియాల మధ్య అధునిక యుద్ధరీతులు, అడ్వాన్స్‌డ్ మిలటరీ సాంకేతికత బదిలీ పెరుగుతున్న నేపథ్యంలో జెలెన్‌స్కీ ప్రపంచ దేశాలను హెచ్చరించారు. ఉత్తర కొరియా మరిన్ని బలగాలను తమతో పోరాడేందుకు పంపించనుందని, అందకు తాము సిద్ధంగా ఉన్నట్లు జెలెన్‌స్కీ తెలిపారు. మాస్కో, ప్యాంగ్‌యాంగ్ మధ్య బంధం కారణంగా కొరియా చుట్టున్న దేశాల్లో, జలాల్లో అస్థిరత, ప్రమాదం పెరిగేందుకు అవకాశం ఉందని అన్నారు. ఈ విషయాన్ని ప్రపంచ దేశాలు అర్థం చేసుకోవాలని చెప్పారు. మరోవైపు తమకున్న సమాచారం ప్రకారం 1100 మంది కిమ్ సైన్యం చనిపోయి ఉండడమో లేదా గాయపడడమో జరిగిందని దక్షిణ కొరియా వెల్లడించింది.పుతిన్‌తో కిమ్‌కు ఉన్న మైత్రి నేపథ్యంలో రష్యా సైన్యాన్ని బలోపేతం చేసేందుకు పాంగ్‌యాంగ్ తమ సైనికులను బరిలోకి తీసుకొచ్చింది. రష్యాలో శిక్షణ అనంతరం గత కొన్నినెలల నుంచి ఉత్తర కొరియా సైనికులు కుర్స్క్ రీజియన్‌లో ఉక్రెయిన్ దళాలతో పోరాడుతున్నారు. ఆగస్టు నుంచి దాదాపు 12000 మంది ఉత్తర కొరియా సైనికులు ఈ ప్రాంతంలో మోహరించినట్లు ఉక్రెయిన్ వెల్లడించింది.



## తుర్కియే ఆయుధ కర్మాగారంలో భారీ పేలుడు

**ఇంటర్నెట్ డెస్క్,తెలంగాణ ముచ్చట్లు:**
తుర్కియేలోని ఆయుధ తయారీ కేంద్రంలో మంగళవారం భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోగా, ముగ్గురు గాయపడినట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ప్రమాదం జరిగిన ఫ్యాక్టరీ బల్కిసెర్ ప్రావిన్స్‌లోని కవక్లి అనే పట్టణ శివార్లలో ఉంది. దీనిలో మందుగుండు, ఫ్లేయర్స్, ఇతర ఆయుధాలను తయారు చేసి విదేశాలకు ఎగుమతి చేస్తారు.తుర్కియే కాలమానం ప్రకారం ఉదయం 8.25 నిమిషాలకు జరిగిన ఈ పేలుడు దెబ్బకు భారీ అగ్నిగోళం గాల్లోకి ఎగసింది. జెఎస్ఆర్ ఎక్స్‌ప్లోజీవ్స్ ఫ్యాక్టరీలోని ప్రధాన భవనం పూర్తిగా కుప్పకూలిపోయింది. చుట్టుపక్కల భవనాలు కూడా దెబ్బతిన్నాయి. దీనిని క్యాప్సుల్ ప్రొడెక్షన్ విభాగంగా పేర్కొంటున్నారు. దీనిపై దర్యాప్తు చేపట్టినట్లు ఆ దేశ ఇంటీరియర్ మంత్రి వెల్లడించించారు. ఇప్పుడే ప్రమాదానికి గల కారణాలను వెంటనే చెప్పలేమన్నారు.పేలుడు జరిగిన వెంటనే భారీగా అగ్నిమాపక సిబ్బంది అంబులెన్స్‌లు అక్కడికి చేరుకొన్నాయి. ప్రమాదం జరిగిన వేళ ఫ్యాక్టరీలో ఎంత మంది ఉన్నారో తెలుసుకునేందుకు అధికారులు యత్నిస్తున్నారు.



## బోరుబావిలో పడ్డ మూడేళ్ల చిన్నారి ముమ్మరంగా సహాయక చర్యలు

**ఇంటర్నెట్ డెస్క్,తెలంగాణ ముచ్చట్లు:**
రాజస్థాన్‌లో మూడేళ్ల చిన్నారి ఆడుకుంటూ వెళ్లి ప్రమాదవశాత్తు 150 అడుగుల లోతు ఉన్న బోరుబావిలో పడింది. దీనిపై బాలిక తల్లిదండ్రులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలు ఘటనాస్థలికి హుటాహుటిన చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

**పాప సేఫ్ - క్లియర్‌గా కనిపిస్తున్న కదలికలు - సహాయక చర్యలు ముమ్మరం**

సోమవారం మధ్యాహ్నం కిరాత్‌పురలోని ధని బడియాలి గ్రామంలో బోర్‌వెల్‌లో పడిపోయిన 3 ఏళ్ల చిన్నారి చెత్నాను బయటకు తీసుకొచ్చేందుకు సహాయక బృందాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. సీసీ కెమెరా ఫుటేజ్ ద్వారా చిన్నారి చేతుల కదలికలు స్పష్టంగా కనిపిస్తున్నాయని సహాయక బృందాలు తెలిపాయి.సోమవారం రాత్రి బాలికను బయటకు తీసుకొచ్చేందుకు బోర్‌వెల్‌లో రింగ్ రాడ్‌ను అమర్చారు. అయితే ఆ రాడ్ బాలిక దుస్తులకు ఇరుక్కుపోడం వల్ల ఆ ప్రయత్నం విఫలమైంది. అయితే పాపలో ఇంకా కదలికలు ఉన్న రీత్యా, ఆమెను రక్షించేందుకు ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు అన్ని విధాల ప్రయత్నాలు చేస్తున్నాయి.సోమవారం మధ్యాహ్నం పాప బోర్‌వెల్‌లో పడిపోగా, సహాయక బృందాలు సాయంత్రానికల్లా అక్కడకు చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించాయి. తరువాత చిన్నారి పరిస్థితి తెలుసుకునేందుకు బోర్‌వెల్‌లోకి ఆక్సిజన్, కెమెరాలను పంపించారు. పాప సుమారు 150 అడుగుల లోతులో తలకిందులుగా చిక్కుకుపోయిందని గుర్తించినట్లు రెస్క్యూ సిబ్బంది తెలిపారు. ఆ అమ్మాయి ఏడుపు శబ్దం అడపాదడపా వినిపిస్తోందని అన్నారు.

రాజస్థాన్‌లో బోరుబావులు చిన్నారులను మింగేస్తున్నాయి!. ఇటీవల 175 అడుగుల లోతు ఉన్న బోరుబావిలో పడిన 5 ఏళ్ల బాలుడు మృతి చెందిన ఘటన మరవకముందే, అలాంటి మరో ఘటన జరిగింది. కొట్‌పూతలోబహారోడ్ జిల్లాలో మూడేళ్ల చిన్నారి తన తండ్రి పొలంలో ఆడుకుంటూ వెళ్లి ప్రమాదవశాత్తు 150 అడుగుల లోతు ఉన్న బోరుబావిలో పడింది. దీనిపై బాలిక తల్లిదండ్రులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలు ఘటనాస్థలికి హుటాహుటిన చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే అంబులెన్స్, జేసీబీలతో ఘటనాస్థలికి చేరుకున్నట్లు డీఎస్పీ రాజేంద్ర బుర్దకు తెలిపారు. ప్రస్తుతం బాలికకు ఆక్సిజన్‌ను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇక బాలిక కదలికలను కెమెరా ద్వారా పరిశీలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అయితే, ఆ బోరుబావిని బాలికి తండ్రి భూప్‌సింగ్ జాట్ కొద్ది రోజుల క్రితమే తవ్వించినట్లు స్థానికులు తెలిపారు. అంతకుముందు పరిశ్రమల శాఖ మంత్రి రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్ అధికారులతో మాట్లాడారు. బాలికను త్వరగా రక్షించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.బోరుబావుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని రాజస్థాన్ పోలీసులు ఎక్స్ వేదికగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉన్న ఎండిపోయిన బావులు, బోరుబావులు ప్రజలకు ప్రమాదకరమని తెలిపారు. ఎక్కడైనా ఓపెన్ బోర్‌వెల్ లేదా ఎండిపోయిన బావిని చూస్తే ఎస్‌డీఆర్ఎఫ్ హెల్ప్‌లైన్ 01412759903 లేదా 8764873114కు తెలియజేయాలని తెలిపారు.



## లోయలో పడ్డ జవాన్ల వాహనం ఐదుగురు సైనికులు మృతి

**ఇంటర్నెట్ డెస్క్,తెలంగాణ ముచ్చట్లు:**
జమ్ముకశ్మీర్‌లో వాహనం లోయలోపడి ఐదుగురు సైనికులు మృతిచెందారు. మరో ఐదుగురు గాయపడ్డారు. పూంఛ్ జిల్లా ఎల్ ఓసీ సమీపంలోని ఘరోయా ప్రాంతంలో మంగళవారం సాయంత్రం ఈ ప్రమాదం జరిగింది. జవాన్ల వాహనం 300 అడుగుల లోతున్న లోయలో పడిపోయింది. ప్రమాద సమయంలో వాహనంలో డ్రైవర్‌తో సహా 10 మంది ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే సహాయక బృందాలు ఘటనాస్థలికి చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. అయితే ఈ ఘటనలో ఉగ్ర కోణం లేదని సైన్యం తెలిపింది. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకుంటున్నామని డిఫెన్స్ ప్రతినిధి ఒకరు తెలిపారు. బహుశా రోడ్డు మలుపు వద్ద డ్రైవర్ నియంత్రణ కోల్పోయి ఉండవచ్చని అన్నారు. బనోయికి ఆరు వాహనాలతో కూడిన కాన్వాయ్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని వెల్లడించారు. ఇదిలా ఉండగా, లోయ నుంచి జవాన్ల మృతదేహాలను వెలికి తీసినట్లు ఆర్మీ అధికారులు తెలిపారు. గాయపడిన సైనికులను పూంఛ్‌లోని ఫీల్డ్ ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు. అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉందన్నారు. లెఫ్టినెంట్ జనరల్ MV సుచింద్ర కుమార్, ధృవ కమాండ్ అన్ని ర్యాంకుల అధికారులు ఐదుగురు వీర జవాన్ల మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలిపాయని నార్తర్న్ కమాండ్ పేర్కొంది. ఇక, మృతుల కుటుంబాలకు తాము అండగా నిలుస్తామని ధృవ కమాండ్ తెలిపింది.

**కాంగ్రెస్ సంతాపం**

సైనికులు మరణం పట్ల కాంగ్రెస్ సంతాపం తెలియజేసింది. సైనికులు దేశానికి చేసిన నిస్వార్థ సేవను ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కొనియాడారు. ఈ ఘటన చాలా బాధాకరమైందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. మృతులు కుటుంబాలకు సంతాపం తెలిపారు. గాయపడిన సైనికులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ఈ ఘటన పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



## హమాస్ లీడర్‌ను అంతం చేశాం

**ఇంటర్నెట్ డెస్క్,తెలంగాణ ముచ్చట్లు:**
హమాస్ లీడర్ ఇస్మాయిల్ హనియా మీద దాడి చేసి అంతం చేసినట్లు ఇజ్రాయెల్ తాజాగా ధ్రువీకరించింది. ఈ విషయాన్ని టెల్అవీవ్ రక్షణ మంత్రి కాట్జ్ స్పష్టం చేశారు. అదే విధంగా హౌతీలపై కూడా దాడి చేస్తామని హెచ్చరించారు. యెమెన్‌లోని హౌతీ తిరుగుబాటుదారులకు సంబంధించిన మౌలిక సదుపాయాలను ధ్వంసం చేస్తామని, వారి నాయకులకు శిరచ్ఛేధం చేస్తామని కాట్జ్ అన్నారు.జులై 31న లెబనాన్ రాజధాని బీరుట్‌లోని దక్షిణ శివారు ప్రాంతాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడి చేసింది. ఈ దాడిలో హెజ్బుల్లా అగ్రశ్రేణి కమాండర్ ఫువాద్ షుక్ర్ మరణించారు. ఇది జరిగిన కొన్ని గంటల తర్వాత హమాస్ లీడర్ హనియాను కూడా ఇజ్రాయెల్ అంతం చేసింది.

**యెస్ - మేమే హతమార్చాం**

యహ్యా సిన్వర్ అంతమైన తరువాత ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లోని ఆ దేశ నూతన అధ్యక్షుడి ప్రమాణస్వీకారంలో పాల్గొన్న హనియా, అదే నగరంలో హత్యకు గురయ్యారు. పథకం ప్రకారమే ఇజ్రాయెల్ ఈ దాడి చేసిందని ఇరాన్ అప్పుడే ఆరోపించింది. అయితే, టెల్అవీవ్ దీనిపై ఎలాంటి ప్రకటన చేయలేదు. తాజాగా ఈవిషయాన్ని ధ్రువీకరించడం గమనార్హం.

**తగ్గడం లేదు!**

మరోవైపు గాజాలో యుద్ధం మొదలైనప్పటి నుంచి హౌతీలు ఇజ్రాయెల్‌పై క్షిపణి దాడులు చేస్తూనే ఉన్నారు. వీరికి ప్రధానంగా ఇరాన్ మద్దతిస్తూ వస్తోంది. తాము పాలస్తీనియన్లకు మద్దతుగా వ్యవహరిస్తున్నామని హౌతీ తిరుగుబాటుదారులు చెబుతున్నారు. గాజాపై యుద్ధాన్ని ఆపే వరకు ఈ దాడులు కొనసాగిస్తామంటున్నారు. దీంతో హౌతీల సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ సైనిక దళాలు ప్రతిదాడులు చేస్తున్నాయి.



## కిమ్స్‌కు క్యూ కట్టిన రాజకీయ నేతలు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు**
రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన రాజకీయ రంగు పులుముకోవడం సరికాదంటూ పలువురు రాజకీయ నేతలు వ్యాఖ్యానించారు. ఇక్కడితో ఈ విషయాన్ని వదిలేసి చట్టం తన పని తాను చేసుకుపోయే విధంగా సహకరించాలని సూచించారు. కిమ్స్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న శ్రీతేజ్‌ను పరామర్శించిన నేతలు బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు.

**ఖర్చులన్నీ అల్లు అర్జున్ భరించాలి :**


సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై పలు రాజకీయ పార్టీలు తమదైన శైలిలో స్పందించాయి. కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను భారతీయ జనతా పార్టీ నేతలు పలువురు పరామర్శించారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ తెలుసుకున్నారు. తొక్కిసలాట ఘటనను రాజకీయం చేయడం మానుకోవాలని ఆమె కోరారు. శ్రీతేజ్ కుటుంబాన్ని, అతని వైద్య ఖర్చులను హీరో అల్లు అర్జున్ భరించాలని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. అల్లు అర్జున్‌ను పోలీస్ స్టేషన్‌కు పిలిపించడం మంచి పద్ధతి కాదని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

**సినిమాలకు సంబంధించి చట్టాలు చేయాలి :**

సినీ రంగాన్ని ప్రక్షాళన చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బాలుడు శ్రీతేజ్‌ను కూనంనేని పరామర్శించి బాలుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. సినిమాలకు సంబంధించి కొత్త చట్టాలు చేయాల్సిన పరిస్థితి ఉందని, సెన్సార్ బోర్డు కూడా దీనిని క్షుణ్ణంగా పరిశీలించి అనుమతులు ఇవ్వాలని కూనంనేని విజ్ఞప్తి చేశారు.

**ఇంటి వద్దే ఎందుకు ఆపలేదు :**

సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన పట్ల సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ఆ పార్టీ పొలిట్ బ్యూరో సీనియర్ సభ్యుడు బీవీ రాఘవులు సానుభూతి వ్యక్తం చేశారు. అల్లు అర్జున్ సినిమా చూసేందుకు అనుమతి నిరాకరించామన్న పోలీసులు ఆయన్ను ఇంటి వద్దే ఎందుకు నిలువరించలేదని తమ్మినేని వీరభద్రం ప్రశ్నించారు.



## అమెరికా మాజీ అధ్యక్షుడుకు అస్వస్థత

**ఇంటర్నెట్ డెస్క్,తెలంగాణ ముచ్చట్లు:**
అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ అస్వస్థతకు గురయ్యారు. ఆయనను వాషింగ్టన్‌లోని ఓ ఆస్పత్రిలో చేర్పించినట్లు క్లింటన్ వ్యక్తిగత సిబ్బంది తెలిపారు.బిల్ క్లింటన్ జ్వరంతో బాధపడుతున్నట్లు అధికారులు చెప్పారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని, ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని వెల్లడించారు. తనకు అందుతున్న వైద్య సేవల పట్ల క్లింటన్ సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. క్రిస్మస్ నాటికి ఆయన ఇంటికి తిరిగి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు బిల్ క్లింటన్. అమెరికా అధ్యక్షుడిగా బిల్‌క్లింటన్ రెండు సార్లు (1993-2001) సేవలందించారు. 2001 తర్వాత వైట్‌హౌస్‌ను వీడిన ఆయన తీవ్ర ఆరోగ్య సమస్యలు ఎదుర్కొన్నారు. 2004లో తీవ్ర ఛాతీ నొప్పి, శ్వాసకోస సమస్యలు రావడం వల్ల ఆయనకు నాలుగుసార్లు బైపాస్ సర్జరీ చేశారు. ఏడాది తర్వాత ఊపిరితిత్తులు మళ్లీ దెబ్బతినడం వల్ల తిరిగి ఆస్పత్రిలో చేరాల్సి వచ్చింది. 2010లో గుండె సంబంధిత సమస్య వచ్చి మరోసారి శస్త్ర చికిత్స చేసి రెండు స్టంట్లు అమర్చారు. తర్వాత కొన్ని రోజులకు ఆయన పూర్తిగా కోలుకున్నారు. ఆ తర్వాత 2021లో మూత్రనాళ ఇన్‌ఫెక్షన్‌కు చికిత్స తీసుకున్నారు. ఇటీవల అధ్యక్ష ఎన్నికల నేపథ్యంలో డెమొక్రట్ల తరఫున ఆయన చురుకుగా ప్రచారం నిర్వహించారు.



## అంతరిక్షంలో సునీతా విలియమ్స్ సేఫ్..క్రిస్మస్ వేడుకలు..

**ఇంటర్నెట్ డెస్క్,తెలంగాణ ముచ్చట్లు:**
ఈ ఏడాది జూన్‌లో ఐఎస్ఎస్‌కు వెళ్లిన సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్‌లు.. వ్యోమనౌకలో సాంకేతిక సమస్యలతో అక్కడే చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి వారక్కడే ఉన్నారు. ఇద్దరు వ్యోమగాములను తీసుకురావడానికి నాసా చాలా ప్రయత్నించింది అయితే అది అవలేదు. మొదట ఫిబ్రవరిలో వారిని తీసుకువస్తామని నాసా చెప్పింది. ఎలాన్ మస్క్‌కు సంబంధింఇన స్పేస్ ఎక్స్ రాకెట్లో తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపింది. అయితే తాజాగా వచ్చే ఏడాది మార్చి చివర్లో లేదా ఏప్రిల్ మొదటివారంలో వ్యోమగాములను భూమిని చేరుకునే అవకాశముందని నాసా మళ్లీ ప్రకటించింది.

ఈ క్రమంలో అంతరిక్షంలో చిక్కుకుపోయిన వ్యోమగాములు ఆరోగ్యం మీద అనేక అనుమానాలు తలెత్తాయి. వారు చనిపోతారని ఆందోళనలు తలెత్తాయి. అయితే నాసా వీటన్నిటికీ ఎప్పటికప్పుడు సమాధానం ఇస్తూనే ఉంది. వ్యామగాముల ఆరోగ్యం మీ శ్రద్ధ తీసుకుంటున్నామని...ఎపటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని చెబుతూనే ఉంది. వ్యోమగాముల ఫోటోలను పోస్ట్ చేస్తూనే ఉంది. తాజాగా సునీతా విలియమ్స్, మిగతా వారు



స్పేస్‌లో క్రిస్మస్ సంబరాలను జరుపుకుంటున్న వీడియోను తన ఎక్స్ ప్లాట్ ఫామ్‌లో పోస్ట్ చేసింది నాసా. ఇందులో సునీతా మాట్లాడారు కూడ. తామందరం బాగానే ఉన్నామని..క్రిస్మస్ వేడుకలు చేసుకుంటున్నామని తెలిపారు. భూమి మీద ఉన్న వారందరికీ వ్యోమగాములు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## ఎలక్షన్ రూల్స్‌లో మార్పులు

**ఇంటర్నెట్ డెస్క్,తెలంగాణ ముచ్చట్లు:**
ఎన్నికల ప్రక్రియకు సంబంధించి నిబంధనల్లో మార్పులు చేయడాన్ని వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ దీనిపై సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఈ చర్యల వల్ల ఎన్నికల ప్రక్రియ సమగ్రతకు భంగం కలగవచ్చని కాంగ్రెస్ పేర్కొంది. ఎన్నికల కమిషన్ ఇటీవల చేసిన సవరణలను సవాలు చేస్తూ రిట్ పిటిషన్ దాఖలు చేసింది.ఎన్నికలకు సంబంధించిన ఎలక్ట్రానిక్ రికార్డులను ఎవరైనా తనిఖీ చేసేందుకు అనుమతించే నిబంధనల్లో ఎన్నికల సంఘం ఇటీవల మార్పులు చేసింది. పోలింగ్‌కు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్, వెబ్‌కాస్టింగ్ రికార్డులను, అభ్యర్థులకు చెందిన వీడియో రికార్డులను తనిఖీ చేయకుండా నిషేధం విధించింది. ఎన్నికల సంఘం సిఫార్సు మేరకు ఎన్నికల నిర్వహణ నిబంధనలు 1961లోని రూల్ 93(2)(ఏ)ను కేంద్ర న్యాయ శాఖ సవరించింది.ఈ చర్యలను కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది. ఇదే అంశంపై ఏఐసీసీ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ సుప్రీం కోర్టులో తాజాగా రిట్ పిటిషన్ దాఖలు చేశారు. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాల్సిన ఎన్నికల కమిషన్ ఏకపక్షంగా, ప్రజలతో సంప్రదింపులు లేకుండా ఎన్నికల ప్రక్రియ నిబంధనల్లో మార్పులు చేయడం దారుణమన్నారు.



# ఫిబ్రవరిలో మొదలు

కథానాయకుడు విజయ్ దేవరకొండ ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఓ స్పై యాక్షన్ థ్రిల్లర్ చేస్తున్నారు. ఇది ఇప్పటికే ముగింపు దశకు చేరుకుంది. దీన్ని జనవరి చివరి నాటికి పూర్తి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే విజయ్ కొత్త చిత్ర సన్నాహాలు ఊపందుకున్నాయి. ఆయన రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్నట్లు ఇప్పటికే అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. దీన్ని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ చిత్రం ఫిబ్రవరి నుంచి చిత్రీకరణ ప్రారంభించుకోనుందని సమాచారం. అంతేకాదు దీని కోసం విజయ్ గుర్రపు స్వారీలో ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నట్లు తెలిసింది. 1854-78 మధ్య రాయలసీమ నేపథ్యంలో సాగే ఆసక్తికర కథాంశంతో ఈ చిత్రం రూపొందనుంది. దీంట్లో విజయ్ దేవరకొండ శక్తిమంతమైన యోధుడి పాత్రలో కనువిందు చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. రష్మిక కథానాయికగా కనిపించే అవకాశముంది. త్వరలో మరిన్ని వివరాలు వెల్లడి కానున్నాయి.

# ఇండియా హౌజ్ 'సతి'.. చాలా స్పెషల్..!

కార్తికేయ 2 తో పాన్ ఇండియా హిట్ అందుకున్న నిఖిల్ తన నెక్స్ట్ సినిమాను కూడా అదే రేంజ్ లో ప్లాన్ చేస్తున్నాడు. నిఖిల్ హీరోగా రామ్ వంశీకృష్ణ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న సినిమా ది ఇండియా హౌజ్. ఈ సినిమాను అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ , వి మెగా ప్టర్స్ బ్యానర్ లో అభిషేక్ అగర్వాల్, రామ్ చరణ్, విక్రం రెడ్డి కలిసి నిర్మిస్తున్నారు. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా నుంచి లేటెస్ట్ గా కథానాయిక పోస్టర్ రిలీజ్ చేశారు.

నిఖిల్ ది ఇండియా హౌజ్ లో సయి మంజ్రేకర్ హీరోయిన్ గా నటిస్తుంది. అమ్మడి బర్త్ డే కానుకగా సినిమా నుంచి ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. ఈ సినిమాలో సయి మంజ్రేకర్ సతి పాత్రలో నటిస్తున్నారు. ది ఇండియా హౌజ్ ఫస్ట్ లుక్ లో సంప్రదాయ లుక్ తో శారీ, ఒంటి మీద నగలతో సయి మంజ్రేకర్ లుక్ అదిరిపోయింది. 1905 నేపథ్యలో పీరియాడిక్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతుంది. సినిమా అనౌన్స్ మెంట్ రోజు ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్ చేయగా అప్పటికే సినిమాపై సూపర్ బజ్ ఏర్పడింది. సినిమాలో అనుపమ్ ఖేర్ కూడా ఇంపార్టెంట్ రోల్ ప్లే చేస్తున్నారు. ది ఇండియా హౌజ్ సినిమా తో మరోసారి నిఖిల్ పాన్ ఇండియా హిట్ టార్గెట్ పెట్టుకున్నాడు. సినిమా నుంచి సతి పోస్టర్ రిలీజ్ కాగా త్వరలోనే సినిమా నుంచి మరో టీజర్ రాబోతుందని తెలుస్తుంది.కార్తికేయ 2 తర్వాత ఒకటి రెండు ప్రయత్నాలు చేసిన నిఖిల్ మళ్లీ ది ఇండియా హౌస్ తోనే పాన్ ఇండియా అటెంప్ట్ చేస్తున్నాడు.



## sports స్పోర్ట్స్



# భారత్ విజయ పరంపర.. విండీస్‌పై 115 పరుగుల తేడాతో గెలుపు

భారత్ మహిళల విజయపరంపర కొనసాగుతోంది. వెస్టిండీస్‌తో జరిగిన టీ20 సిరీస్‌ను 2-1తో కైవసం చేసుకొని, వన్డే సిరీస్‌లో తొలి మ్యాచ్‌ను చేజిక్కించుకున్న భారత్.. తాజాగా రెండో మ్యాచ్‌లోనూ విజయ దుందుభి మోగించింది. 115 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. మరో మ్యాచ్ మిగిలుండగానే ఈ వన్డే సిరీస్‌ను కూడా సొంతం చేసుకుంది. 359 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ప్రత్యర్థి జట్టు 46.2 ఓవర్లలో 243 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ మాథ్యూస్ (106; 109 బంతుల్లో 13×4) సెంచరీ సాధించింది. భారత్ బౌలర్లలో ప్రియా మిశ్రా 3 వికెట్లు పడగొట్టగా, దీప్తి శర్మ, ప్రాతిక, సాధు తలో 2 వికెట్లు, రేణుక ఠాకూర్ ఒక వికెట్ చొప్పన తీశారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 358 పరుగులు చేసింది.జట్టును విజయతీరాలకు చేర్చేందుకు కెప్టెన్ మాథ్యూస్ చాలా ఆరాటపడింది. కానీ, ఆమె శ్రమ వృథా అయింది. 359 పరుగుల భారీ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన విండీస్‌కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. సోసెఫ్ (15) తక్కువ స్కోరుకే వెనుదిరిగింది. దీప్తి శర్మ బౌలింగ్‌లో ప్రాతికకు క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కు చేరింది. తర్వాత క్రీజులోకి వచ్చిన నెరిస్సా (13), విలియమ్స్ (0), డాటిన్ (10) తక్కువ స్కోరుకే పెవిలియన్‌కు చేరుతున్నా.. మాథ్యూస్ మాత్రం క్రీజులో నిలదొక్కుకుంటూ ఇన్నింగ్స్ నిర్మించే ప్రయత్నం చేసింది. వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు బాదుతూ భారత్ బౌలర్లను కాస్త కంగారుపెట్టింది. క్యాంప్ బెల్ (38) మినహా పెద్దగా ఎవరూ రాణించలేదు. చివర్లో జేమ్స్ (25), ఫ్లెచర్ (22)కాస్త దూకుడు ప్రదర్శించడంతో విండీస్ ఆ మాత్రం స్కోరైనా చేయగలిగింది. భారత్ బ్యాటర్లలో హర్లీన్ డియోల్ (115; 103 బంతుల్లో 16 ఫోర్లు) శతకంతో కదం తొక్కింది. వన్‌డౌన్‌లో వచ్చిన డియోల్ బౌలర్లపై విరుచుకుపడింది. ఎడాపెడా బౌండరీలు బాదేసి విండీస్ బౌలర్లను బెంబేలెత్తించింది. ఓపెనర్ స్మృతి మంధాన (53; 47 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) వరుసగా ఐదో అర్ధసెంచరీ చేసింది. మరో ఓపెనర్ ప్రతీకా రావల్ (76; 86 బంతుల్లో 10 ఫోర్లు, 1 సిక్స్) అదరగొట్టింది. జెమీమా రోడ్రిగ్స్ (52; 36 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) కూడా హాఫ్ సెంచరీతో మెరిసింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (22) పరుగులు చేసింది. వన్డేల్లో భారత్ 350కిపైగా స్కోరు చేయడం ఇది రెండోసారి. 2022లో ఐర్లాండ్‌పై కూడా సరిగ్గా 358/5 స్కోరు చేసింది



# అవార్డులే నా లక్ష్యం కాదు

ఒకే ఒలింపిక్స్‌లో భారత్‌కు రెండు మెడల్స్ సాధించిన షూటర్ మను బాకర్ కు ఖేల్ రత్న అవార్డుల నామినేషన్ల జాబితాలో చోటు దక్కని విషయం తెలిసిందే. దీనిపై ఇప్పటికే ఆమె కుటుంబసభ్యులు, క్రీడాభిమానులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ విషయంపై మను బాకర్ మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియలో ఏదో లోపం జరిగి ఉండొచ్చని..దానిని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. ఒక అథ్లెట్‌గా దేశం కోసం ఆడటం తన బాధ్యత అని వెల్లడించారు. ప్రజల్లో గుర్తింపు, అవార్డులు తనకు స్ఫూర్తినిస్తాయే.. కానీ, అవే తన లక్ష్యాలు కాదని సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు.కాగా అంతకు ముందు ఆమె కోచ్ జస్పాల్ రాణా స్పందించారు. ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన చరిత్ర సృష్టించిన మను బాకర్ ఎవరో కమిటీ వారికి తెలీదా?అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. “దేశానికి అంతటి పేరు తెచ్చిన మను దరఖాస్తు చేసుకోలేదని అంటున్నారు. అలా ఎలా చెబుతారు? తను దరఖాస్తు చేసుకోకపోయినా లిస్ట్‌లో కచ్చితంగా తన పేరు ఉండి తీరాలి. ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న దరఖాస్తుల్లో ఆమె పేరు లేకపోతే క్రీడా మంత్రిత్వ శాఖ, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఏమి చేస్తున్నాయి..దీనికి వారినే బాధ్యులను చేస్తాను” అని అన్నారు. క్రీడాకారులు అవార్డుల కోసం నేరుగా దరఖాస్తు చేసుకోవాలనే నిబంధనలు ఉండకూడదన్న అభిప్రాయం వ్యక్తం చేశారు.సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ వి.రామసుబ్రమణియన్ నేతృత్వంలో 12 మందితో దేశ అత్యున్నత క్రీడా పురస్కారం ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న అవార్డు కమిటీ ఏర్పాటు చేశారు. ఈ అవార్డుల కోసం స్వయంగా దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని అథ్లెట్లకు మంత్రిత్వ శాఖ కల్పించింది. అయితే ఈ జాబితాలో మను బాకర్‌కు చోటుదక్కకపోవడంతో వివాదం మొదలైంది. కాగా ఈ పురస్కారానికి ఇంకా తుది ప్రతిపాదనల జాబితా సిద్ధం కాలేదని, అందులో ఆమె పేరు ఉంటుందని కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ ఉన్నత వర్గాలు చెబుతున్నాయి. “ఇంకా తుది జాబితా సిద్ధం కాలేదు. వచ్చిన ప్రతిపాదనలపై ఒకట్రెండు రోజుల్లో క్రీడా మంత్రి మన్‌సుఖ్ మాండవీయ నిర్ణయం తీసుకుంటారు. ఇందులో కచ్చితంగా ఆమె (మను) పేరుండే అవకాశముంది” అని ఆ వర్గాలు తెలిపాయి.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2013/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in